తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
23 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 185
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం

- ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్


కువైట్ సిటీ:తరంగాలు
ప్రధాని మోడీ కి కువైట్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించింది. కువైట్ ఎమిర్ షేక్ మిశాల్ అల్-అహ్మద్ అల్-జాబెర్ అల్-సబా ఈ అవార్డును మోడీకి అందజేశారు. వివిధ దేశాల నుంచి ప్రధాని మోడీకి లభించిన 20వ అంతర్జాతీయ -మిగతా 3 లో



## శాంతికి, ప్రేమకు ప్రతిరూపం ప్రఖ్యాత మెదక్ చర్చి

- రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ వర్మ
-మెదక్ చర్చి వజ్రోత్సవ వేడుకలు

-మెదక్
శాంతికి ప్రేమకు మారుపేరుగా మెదక్ చర్చి నిలిచిపోయిందని రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ వర్మ తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చి నిర్మించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చి నిర్వాహకులు, పాస్టర్లు ఆదివారం ఏర్పాటు చేసిన వజ్రోత్సవాల్లో ఆయన -మిగతా 3 లో



## మహిళలు, వృద్ధుల స్కీంలపై కేజ్రీవాల్ కీలక ప్రకటన

హైదరాబాద్ :తరంగాలు
18 ఏళ్లకు పైబడిన మహిళలకు ప్రతినెలా రూ.1,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందించే 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' స్కీంపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కీలక ప్రకటన చేశారు. ఈ స్కీంకు సంబంధించిన దరఖాస్తులను సోమవారం నుంచి ఇంటింటికి వెళ్లి ఆప్ వలంటీర్లు స్వీకరిస్తారని వెల్లడించారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము మళ్లీ గెలిస్తే ఈ మొత్తాన్ని -మిగతా 3 లో

# రాష్ట్ర అప్పులు తీరేదెట్టా..





- పెద్ద బకాయిలు సరే..
- చిన్న వాటి సంగతేంది?
- జీపీఎఫ్, గ్రాట్యుటీల చెల్లింపులకు సైతం కటకట
- పెండింగ్ బిల్లులపై నిర్దిష్ట కార్యాచరణ లేని వైనం
- ఎఫ్ఆర్‌బీఎమ్ పరిధిలో రూ.60 వేల కోట్ల అప్పు తెచ్చిన సర్కార్
- గ్యారెంటీల రూపంలో మరో రూ.50 వేల కోట్లు, అవిగాక మరో రూ.15 వేల కోట్ల రుణాలు

హైదరాబాద్‌తరంగాలు
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో అప్పులను ఎలా తీరుస్తారు? బకాయిలను ఎలా సర్దుబాటు చేస్తారనేది తేలకుండా ఉంది. గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నాలుగు లక్షల బిల్లులు, రూ.40 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. వీటిలో బడా బడా కాంట్రాక్టర్లకు ఇచ్చే వేల కోట్లతోపాటు ఉద్యోగ విమరణ చేసిన వారు, పెన్షనర్లకు జీపీఎఫ్, గ్రాట్యుటీ రూపంలో -మిగతా 3 లో



## ఈసీ సమగ్రతకు ప్రణాళికాబద్ధమైన హాని

- ఇది కేంద్రం కుట్రలో భాగం
- ఎన్నికల నిబంధనల్లో మార్పులపై
- కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే ఆగ్రహం

న్యూఢిల్లీ:
కొన్ని ఎలక్ట్రానిక్ పత్రాలను బహిరంగంగా తనిఖీ చేయకుండా నిరోధించ టానికి ఎన్నికల నియమావళిని సవరించటంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం -మిగతా 3 లో



## హైదరాబాద్ లో 40శాతం పెరిగిన నేరాలు

- గతేడాది 25488 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 35944 నమోదు
- అన్ని మతాల పండుగలు ప్రశాంతం
- పార్లమెంట్ ఎన్నికలూ ప్రశాంతం : హైదరాబాద్ వార్షిక నేర నివేదికపై సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్‌తరంగాలు
హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్‌లో గతేడాదితో పోల్చితే ఈ ఏడాది 40శాతం నేరాలు పెరిగాయని, అందులో సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ల చోరీలు అధిక సంఖ్యలో ఉన్నాయని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ -మిగతా 3 లో

# అల్లు అర్జున్ ఇంటివద్ద ఉద్రిక్తత



-పూలకుండీలను ధ్వంసం చేసిన ఓయూ జేఏసీ విద్యార్థులు
- ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్
-ప్లకార్డులతో నిరసన..వారిని అడ్డుకుని చితకబాదిన బౌన్సర్లు
- రంగంలోకి పోలీసులు..అదుపులో ఆందోళనకారులు

హైదరాబాద్ తరంగాలు
సినీ హీరో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇంటివద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంపై కొందరు విద్యార్థి జేఏసీ నాయకులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ సర్కార్‌పై అల్లుఅర్జున్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ..ప్లకార్డులతో నిరసన చేస్తుండగా..బౌన్సర్లు వారిని చితక బాదారు. దీంతో -మిగతా 3 లో

# సీఎం రేవంత్‌కు గుణపాఠం తప్పదు



- 'రైతు భరోసా' మోసాన్ని ఎదిరించండి
- ఉద్యమిస్తే మద్దతిస్తాం...
- బడే భాయ్ తో కలిసి చోటే భాయ్ మోసం
- ఆంక్షలతో సగం మందిని ఎత్తేసే కుట్ర
- రైతులకు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్‌తరంగాలు
రైతు భరోసాను ఎగవేసేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదిరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన బహిరంగ లేఖ రాశారు. శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా అసలు విషయాన్ని తేల్చకుండా సంబంధంలేని అంశాలను ప్రస్తావించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను పక్కదారి పట్టించారని ఆరోపించారు. ఆంక్షలు, అనుమానాలు, సందేహాలు -మిగతా 3 లో

## చెన్నై ఎగ్మోర్ రైలులో మంటలు..



–హైదరాబాద్ తరంగాలు

గద్వాల రైల్వేస్టేషన్‌లో చెన్నై ఎగ్మోర్ రైలును అధికారులు నిలిపివేశారు. అకస్మాత్తుగా రైలు ఎక్స్‌ప్రెస్ బోగీలో నుంచి దట్టంగా పొగలు వ్యాపించాయి. దాంతో అధికారులు వెంటనే రైలును ఆపి.. ప్రయాణికులను దింపివేశారు. కాచిగూడ నుంచి చెన్నైకి బయలుదేరిన రైలులో మంటలు చెలరేగాయి. ఎక్స్‌ప్రెస్ రైలులోని ఎనిమిదో నెంబర్ ఏసీ బోగిలో పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనతో ఒక్కసారిగా ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక కేకలు వేశారు.

## హెూం పాయే..!

**శిండే శివసేనకు నిరాశ**

**–ఆశించిన పోర్ట్‌ఫోలియో దక్కని వైనం**

**– 'మహా' సీఎం ఫడ్నవీస్ వద్దే ఆ శాఖ**




ముంబయి తరంగాలు

మహారాష్ట్రలో అధికార కూటమి మహాయుతిలో భాగస్వామిగా ఉన్న శిండే శివసేనకు నిరాశే ఎదురైంది . కీలకమైన హెూం శాఖ కోసం ఎంతో గట్టిగా పట్టుబట్టిన ఆ పార్టీ చీఫ్ ఏక్‌నాథ్ శిండేకు అది దక్కలేదు. సీఎం ఎంపిక నుంచి అసంతృప్తిగా ఉన్న ఆయనకు కోరుకున్న శాఖ కూడా దక్కకపోవటంతో ఆ పార్టీ వర్గాలు నిరాశను వ్యక్తం చేస్తున్నాయి. శిండే కోరిన హెూం పోర్ట్‌ఫోలియోతో పాటు విద్యుత్, న్యాయ శాఖలను రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తన వద్దే ఉంచుకున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ శిండేకు పట్టణాభివృద్ధి, హౌజింగ్ అండ్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ శాఖలను సీఎం కేటాయించారు. మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు వారాలకు పైగా గడిచింది. అయితే, శనివారం రాత్రి మంత్రులకు శాఖల కేటాయింపులు జరిగాయి. మరొక డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్.. కీలకమైన ఆర్థిక, ప్లానింగ్ పోర్ట్‌ఫోలియోలను తిరిగి పొందారు. సీఎం ఎంపిక విషయంలోనూ ఏక్‌నాథ్ షిండే అంసతృప్తిగానే ఉన్నారు. కీలకమైన హెూం శాఖ దక్కుతుందనుకున్నప్పటికీ.. అది ఆయనకు రాలేదు. ఇటీవలే శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్.. ఫడ్నవీస్‌ను కలిశారు. ఆయన తిరిగి బీజేపీ దగ్గరవుతున్నారన్న వార్తలూ వెలువడ్డాయి. దీంతో కూటమిలో తనకు తగిన గౌరవం దక్కటంలేదని శిండే అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తున్నది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలుగా ఫడ్నవీస్, ఏక్‌నాథ్ శిండే, అజిత్ పవార్‌లు ఈనెల 5న ప్రమాణస్వీకారం చేయగా.. 15న మంత్రివర్గ విస్తరణ జరిగిన విషయం విదితమే.

## సంభాల్‌లో బయటపడిన 150 ఏళ్ల నాటి మెట్ల బావి..

హైదరాబాద్ తరంగాలు



ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని చందౌసి ప్రాంతంలో ఒక మెట్ల బావిని ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) బృందం గుర్తించింది. సంభాల్ జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా ఆదివారం ఈ విషయాన్ని మీడియాకు తెలిపారు. 400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో150 ఏళ్ల నాటి 'బావోలి'ని కనుగొన్నట్లు చెప్పారు. ఈ మెట్ల బావి చుట్టూ నాలుగు గదులతో కూడిన పాలరాతి నిర్మాణాలు, కొన్ని అంతస్తులు ఉన్నాయని వివరించారు. 'ఈ అహ్–బావోలి తలాబ్‌ను బిలారి రాజు తాత కాలంలో నిర్మించినట్లు తెలుస్తున్నది. రెండు, మూడు అంతస్తులు పాలరాతితో, పై అంతస్తులు ఇటుకలతో నిర్మించారు. తవ్వకం చుట్టూ నాలుగు గదులు ఉన్నాయి' అని మీడియాతో అన్నారు. కాగా, శనివారం స్థానికంగా సమావేశం నిర్వహించిన తర్వాత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో అక్కడ తవ్వకాలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా తెలిపారు. మెట్ల బావిని గుర్తించిన నిర్మాణం పూర్తిగా మట్టితో కప్పి ఉందని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది మట్టిని తొలగిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం 210 చదరపు మీటర్లు మాత్రమే బయట పడిందని తెలిపారు. మిగిలిన ప్రాంతం ఆక్రమణలో ఉందన్నారు. ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# తైవాన్‌కు సైనిక సాయాన్ని ఆపండి

**–అమెరికా చర్యను తీవ్రంగా ఖండించిన చైనా**



బీజింగ్ తరంగాలు

తైవాన్ జలసంధిలో శాంతి, సుస్థిరతలను దెబ్బతీసే అమెరికా యత్నాలను చైనా తీవ్రంగా ఖండించింది. తైవాన్‌కు సైనిక సాయం, ఆయుధాల అమ్మకాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. శనివారం తైవాన్‌కు 571.3 మిలియన్ డాలర్ల విలువైన సైనిక సహాయాన్ని వైట్‌హౌస్ ప్రకటించడంపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఆదివారం నాడిక్కడ ఒక ప్రకటన చేస్తూ, అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ 295 మిలియన్ల విలువైన ఆయుధాలను తైవాన్‌కు అమ్మేందుకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం 'తైవాన్ స్వాతంత్ర్యానికి మద్దతు ఇవ్వబోమన్న అమెరికన్ నేతలు గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించడమేనని" చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు. అమెరికా తీసుకున్న ఈ చర్య 'తైవాన్ స్వాతంత్ర్య' వేర్పాటువాద శక్తులకు తప్పుడు సంకేతాన్ని పంపుతుందని అన్నారు. చైనాకు చెందిన తైవాన్ ప్రాంతానికి మిలిటరీ సాయం, ఆయుధాల సరఫరాలకు ఆమోదం తెలపడం ద్వారా, ఒక చైనా సూత్రాన్ని, మూడు చైనా–అమెరికా సంయుక్త ప్రకటనలను, ముఖ్యంగా 1982 ఆగస్టు 17 ప్రకటనను, చైనా సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను తీవ్రంగా ఉల్లంఘించిందని ప్రతినిధి విమర్శించారు. .తైవాన్‌ను ఆయుధాలు ఇవ్వడం, తైవాన్ వేర్పాటువాదాన్ని ఎగదోయడం వంటి అమెరికా చర్యలు నిప్పుతో చెలగాటమాడడమే నని పేర్కొన్నారు. తైవాన్ అంశం చైనా కీలక ప్రయోజనాలకు సంబంధించిన అంశంగానే గాక, చైనా– అమెరికా సంబంధాలలో దాటకూడని మొదటి రెడ్ లైన్ కూడా అని నొక్కి చెప్పారు.

చైనాకు చెక్ పెట్టేందుకు తైవాన్‌ను పావుగా వాడుకోజూసే ఎలాంటి యత్నమైనా బెడిసికొట్టక తప్పదు అని ప్రతినిధి చెప్పారు. చైనా తన జాతీయ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందని ప్రతినిధి చెప్పారు.ఇదిలావుండగా తైవాన్ వ్యవహారాలను చూసే చైనా విదేశాంగశాఖ విభాగం ప్రతినిధి జు ఫెంగ్లిన్ మాట్లాడుతూ, "తైవాన్ స్వాతంత్ర్యం" వేర్పాటువాద కార్యకలాపాలు, విదేశీ జోక్యం తైవాన్ జలసంధిలో శాంతికి పెద్ద ముప్పు అని పేర్కొన్నారు. తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేయడాన్ని అమెరికా వెంటనే ఆపాలని, తైవాన్ అంశంపై అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చైనా కోరుకుంటోందని అన్నారు. అమెరికా మిలిటరీ బలగాలపై ఆధారపడి 'తైవాన్ స్వాతంత్ర్యం' సాధించాలనుకుంటున్న డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ అథారిటీకి కూడా ఇదే హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ నెల ప్రారంభంలో, తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేయాలన్న నిర్ణయానికి ప్రతిగా 13 అమెరికన్ మిలిటరీ కంపెనీలపైనా, అలాగే ఆరుగురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లపైన చైనా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే..

# పౌరుల భద్రత, రక్షణే మాకు ముఖ్యం

**– పోలీసులు ఎవరికీ వ్యతిరేకం కాదు**

**– చట్ట ప్రకారమే అల్లు అర్జున్, మోహన్‌బాబుపై చర్యలు : రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్**

**– సంధ్య థియేటర్ ఘటనపై స్పందన**

**– కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో భరోసా కేంద్రం ప్రారంభం**





కరీంనగర్ తరంగాలు

పౌరుల భద్రత, రక్షణ తమకు ముఖ్యమని, పోలీసులు ఎవరికీ వ్యతిరేకం కాదని, సినీ హీరో అయినా క్షేత్రస్థాయిలో పరిస్థి తులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో నిర్మించిన భరోసా కేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్య థియేటర్ ఘటనపై డీజీపీ స్పందించారు. సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లాలంటే పౌరులు బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సినీ ప్రమోషన్ కంటే పౌరుల భద్రత, రక్షణే తమకు ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమని, అల్లు అర్జున్‌కు తాము వ్యతిరేకం కాదని.. చట్ట ప్రకారం ఆయనపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగటం సమాజానికి ఏమాత్రం మంచిది కాదని తెలిపారు. జర్నలిస్టుపై దాడి ఘటనలో సినీ నటుడు మోహన్‌బాబుపై కేసు నమోదు చేశామని, ఈ విషయంలో చట్టపకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు. అందువల్లనే ప్రతి జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 20 ఎస్పీ కార్యాలయాలు, మరో తొమ్మిది కమిషనరేట్లు ఉన్నాయని, ఇప్పటివరకు 27 భరోసా కేంద్రాలను ప్రారంభించినట్టు చెప్పారు. కరీంనగర్‌లో భరోసా కేంద్రాన్ని నిర్మించేందుకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులను వెచ్చించి దాదాపు 6,800 చదరపు అడుగుల భవనాన్ని నిర్మించిందని వివరించారు. ఐజీ రమా రాజేశ్వరితో కలిసి భవనాన్ని ప్రారంభించిన డీజీపీ భరోసా కేంద్ర సేవలను వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో నక్సలిజం లేదని తాము భావించడం లేదని, ఇక్కడివారు పొరుగు రాష్ట్రాల్లో నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు.

# ఢిల్లీ శకటానికి నో ఛాన్స్

**ఆమోదించని నిపుణుల కమిటీ**



న్యూఢిల్లీ: తరంగాలు

రిపబ్లిక్ డే–2025 వేడుకల్లో ప్రదర్శించటం కోసం ఢిల్లీ ప్రభుత్వం ప్రతిపాదించిన శకటాన్ని నిపుణుల కమిటీ ఆమోదించలేదు. దీంతో ఈ సారి రిపబ్లిక్ వేడుకల్లో ఢిల్లీ శకటం కనబడే అవకాశాలు లేవు. ఇక మిజోరాం, సిక్కింలు ఈ సారి వేడుకల్లో పాల్గొనలేమని చెప్పాయి. వచ్చే ఏడాది జనవరి 26న జరగనున్న గణతంత్ర వేడుకలకు రోస్టర్‌లో మొదట ఎంపిక చేసిన 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతా(యూటీ)ల నిపుణుల కమిటీ సమావేశానికి లక్షద్వీప్‌తో పాటు అండమాన్ నికోబార్ దీవుల అధికారులు రాలేదని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. 'నిపుణుల కమిటీ థీమ్, కాన్సెప్ట్, డిజైన్‌లు, విజువల్ ఎలిమెంట్స్‌లోని పలు అంశాలను పరిశీలిస్తుంది. రోస్టర్‌లోని 15 రాష్ట్రాలు, యూటీలలో, నిపుణుల కమిటీ ఢిల్లీ శకటం ప్రతిపాదనను ఆమోదించలేదు" అని వివరించాయి. అయితే, ఢిల్లీ ప్రభుత్వ ప్రతిపాదన వివరాలు, అది ఆమోదింపబడకపోవటానికి గల కారణాలు మాత్రం వెంటనే తెలియరాలేదు. కాగా, గత రెండు దశాబ్దాల్లో ఢిల్లీ ఏడు సార్లు తన శకటాన్ని ప్రదర్శించిందని సదరు వర్గాలు చెప్తున్నాయి. అయితే, శకటం ఎంపికలో వివక్ష చూపుతున్నారనే వాదనలూ ఇప్పటికే ఉన్నాయి. రిపబ్లిక్‌డే–2024 వేడుకలకు ముందు ఢిల్లీ, పంజాబ్, కర్నాటక రాష్ట్రాలు ఇవే ఆరోపణలు చేశాయి. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై వివక్ష కొనసాగుతున్నదనీ, గుజరాత్, యూపీ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలు మాత్రం వరుసగా ఎంపికవుతున్నాయనే వాదనలూ ఉన్నాయి. అయితే, గత రెండు దశాబ్దాల్లో ఈ రెండు రాష్ట్రాల కంటే అనేక రాష్ట్రాలు చాలాసార్లు ఎంపికయ్యాయనీ, ఇందులో జమ్మూకాశ్మీర్, కర్నాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, అసోం వంటి రాష్ట్రాలున్నాయని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి.

# రాష్ట్ర అప్పులు తీరేదెట్టా

(మొదటి తరువాయి)

చెల్లించాల్సిన రూ.20 లక్షలు, రూ.30 లక్షల్లాంటి బాకీలు కూడా ఉన్నాయి. వీటిని చెల్లించేందుకు కూడా 'కటకట' ఏర్పడటం గమ నార్హం. సచివాల యానికి మంచి నీటి పీపాలను సరఫరా చేసే ఓ చిన్న సైజు కాంట్రాక్టరుకు రూ.4 లక్షల బిల్లు ఐదు నెలల నుంచి పెండింగ్‌లో ఉందని తెలిసింది. తమ పిల్లల పెండ్లిళ్లు, వారి ఉన్నత చదువుల కోసం జీపీఎఫ్, గ్రాడ్యుటీ ఉపయోగపడుతుందని భావించిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులు%ా% చెక్కులు, టోకెన్లు విడుదలైనా డబ్బులు తమ ఖాతాల్లో పడటం లేదని వాపోతున్నారు. ఆర్థిక పరిస్థితి సంక్లిష్టంగా ఉన్నప్పటికీ ఇలాంటి చిన్న బిల్లులనైనా చెల్లించటం ద్వారా ఆయా బాధితులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. మరోవైపు వివిధ ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలకు రేషన్ బియ్యం సరఫరా, వివిధ భవనాలకు అద్దెల చెల్లింపులు కూడా సమస్యాత్మకంగానే ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఒక్కో కాంట్రాక్టరుకి రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చెల్లించాల్సి ఉందని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. ఇవన్నీ ప్రస్తుతం పెండింగ్‌లో ఉండటం గమనార్హం.

**ఏడాది కాలంలో అప్పుల పరిస్థితి ఇదీ**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా ఏడాది కాలంలో ఎఫ్‌ఆర్‌బీఎమ్ పరిధిలో రూ.60 వేల కోట్ల అప్పులను తీసుకున్నారు. ఇవిగాక గ్యారెంటీల రూపంలో మరో రూ.50 వేల కోట్లు, గ్యారెంటీలు లేకుండా ఇంకో రూ.15 వేల కోట్ల మేర రుణాలను ప్రభుత్వం తీసుకుంది. మరోవైపు బీఆర్ఎస్ పదేండ్ల ఏలుబడిలో చేసిన అప్పు రూ.6,71,157 కోట్లని రేవంత్ సర్కార్ తన శ్వేతపత్రంలో ప్రకటించింది. ఆ కాలంలో ఉన్న బకాయిలు రూ.40,154 కోట్లు. ఇవి రెండూ కలిపితే మొత్తం అప్పు రూ.7,11,311 కోట్లుగా తేలింది. వీటికితోడు పదేండ్ల కాలంలో కార్పొరేషన్ రుణాలు కూడా పెద్ద మొత్తంలో పేరుకుపోయాయి. పౌరసరఫరాల కార్పొ రేషన్‌కు రూ.50 వేల కోట్లు, విద్యుత్ సంస్థల పేరిట మరో రూ.70 వేల కోట్ల రుణాలున్నాయి. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులకు, వడ్డీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీనెలా కిస్తీలు కడుతుండటం మంచిపరిణామమే. ఇదే సయమంలో పౌర సరఫరాల కార్పొరేషన్, విద్యుత్ సంస్థలకు ఉన్న రుణాలను దశలవారీగానైనా చెల్లించాలనీ, లేదంటే మున్ముందు ఆయా సంస్థలకు ఇబ్బందులు తప్పబోవని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో బకాయిలు, చెల్లింపులు, అప్పులపై ప్రజలకు భరోసా కల్పించాలంటే ప్రభుత్వం తక్షణమే నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించాలి. మరో రెండున్నర నెలల్లో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించాల్సిన తరుణంలో ఇందుకనుగుణంగా సర్కారు అడుగులేయాల్సి ఉంది. కొత్త సంవత్సరంలో జనవరి నుంచే వివిధ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు, సంబంధిత సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ అంశంలో ఏ రకంగా ముందుకెళుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# హైదరాబాద్ లో 40శాతం పెరిగిన నేరాలు

(మొదటి తరువాయి)

తెలిపారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ వార్షిక నేర నివేదికపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియా సమావేశంలో మాట్లాడారు. గతేడాది 25,488 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కాగా, ఈ ఏడాది 35,944 ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయని తెలిపారు. చెదురుమదురు సంఘటనలు మినహా 2024 వ సంవత్సరం చాలా ప్రశాంతంగా గడిచిందన్నారు. హౌంగార్డు నుంచి సీపీ వరకు అందరూ కష్టపడటంతో నగరంలో అన్ని పండుగలు, ర్యాలీలు, సభలు, సమావేశాలతోపాటు పార్లమెంట్ ఎన్నికలూ ప్రశాంత వాతావరణంలో ముగిసాయని తెలిపారు. నగరం ప్రశాంతంగా ఉందని, క్రైమ్ జరిగిన సమయంలో పోలీసులు ఏడు నిమిషాలకన్నా తక్కువ సమయానికే చేరుకుంటున్నారని అన్నారు.

కమిషనరేట్ పరిధిలో 129 పెట్రోలింగ్ కార్లు ఉండగా, 210 బ్లూల్డ్ వాహనాలతోపాటు ఇంటర్ సెప్టర్ వాహనాలు విజిబుల్ పోలీసింగ్‌లో భాగస్వామ్యం చేశామన్నారు. ఈ ఏడాది సౌండ్ పొల్యూషన్‌ను తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామని, డీజేలను నిషేధించామని, దాంతో ప్రజలు హ్యాపీగా ఉన్నారని తెలిపారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి సంఘటన తర్వాత నిరాశ్రయులను షెల్టర్ హౌమ్‌లకు తరలించామన్నారు. రోడ్లు, ఫుట్‌పాత్‌పై ఉన్న వాళ్లపై అన్ని స్టేషన్ పరిధిలో చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆపరేషన్ రోప్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. ట్రై కమిషనరేట్ పరిధిలో 85 లక్షలకు వాహనాల సంఖ్య పెరిగిందన్నారు. సుప్రీంకోర్టు ఆర్డర్స్ ప్రకారం టౌన్ వెండింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తామని, ప్రజా ప్రతినిధులను ఈ కమిటీల్లో భాగస్వామ్యం చేసి ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తామన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కట్టడి చేయడంలో టాస్క్‌ఫోర్స్ ముందుందని, రౌడీలపై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోందన్నారు. నేరాలు గుర్తించడంలో సీసీటీవీల పాత్ర ముఖ్యమైందని, వచ్చే సంవత్సరం పాడైన సీసీటీవీల స్థానంలో కొత్తవి పెడతామన్నారు.

ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ మేనేజ్‌మెంట్ కోసం డ్రోన్స్ వినియోగిస్తామని తెలిపారు. రియల్ ఎస్టేట్ మోసాల్లో డిపాజిట్ పేర్లతో జరిగే మోసాల్లో ప్రాపర్టీ అటాచ్‌మెంట్ చాలా త్వరగా చేస్తున్నామన్నారు. ధన్వంతరి కేసులో 88 ప్రాపర్టీలను అటాచ్ చేశామన్నారు. ఈ ఏడాది ఏసీబీ కేసులో 35 మంది పోలీసులు వివిధ విభాగాల్లో సస్పెండ్ అయ్యారన్నారు. గతేడాది 327 రోడ్డు ప్రమాదాలు జరగ్గా ఈ ఏడాది 215కి తగ్గాయన్నారు.

**రెడ్ కార్నర్ నోటీసులో చాలా ప్రాసెస్ ఉంటుంది..**

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ జరుగుతుందని, ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావుని ఇండియాకు రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు.

రెడ్ కార్నర్ నోటీసులో చాలా ప్రాసెస్ ఉంటుందని, ఢిల్లీలో సీబీఐని కలిసి రెడ్ కార్నర్ నోటీసులు త్వరగా జరిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ప్రభాకర్ రావు రాజకీయ శరణార్థిగా గుర్తించాలని అమెరికా ప్రభుత్వానికి పెట్టుకొన్నాడని తెలిసింది.

**సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతాం**

సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతామని సీపీ తెలిపారు. తాజాగా 36 రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. ఈ సంవత్సరం రూ.297 కోట్ల సైబర్ మోసాలు జరిగాయని, 4047 కేసులు నమోదయ్యాయని తెలిపారు. డిజిటల్ అరెస్ట్‌లు, పెట్టుబడుల మోసాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రూ. 42 కోట్లు రికవరీ చేశామని, 500లకు పైగా సైబర్ నేరగాళ్ళను అరెస్ట్ చేశామని తెలిపారు. గుజరాత్, రాజస్థాన్, సౌత్ ఇండియాకి చెందిన సైబర్ నేరగాళ్ళు ఎక్కువగా ఉన్నారని, బ్యాంకింగ్ సిస్టమ్ ద్వారానే సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల్లో బ్యాంకు అధికారుల పాత్ర కూడా ఉందన్నారు.

**మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత..**

నగరంలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సీపీ తెలిపారు. మహిళా భద్రత విభాగంలో మొత్తం 7 ఉమెన్ పోలీస్‌స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. పోకిరీలు, ఆకతాయిలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ఈ ఏడాది 1465 కేసులు నమోదు చేయగా, 2208 మందిని షీటీమ్స్ పట్టుకున్నాయని వివరించారు. ఈ కేసుల్లో 33 మందికి శిక్ష పడిందన్నారు.

# అల్లు అర్జున్ ఇంటివద్ద ఉద్రిక్తత

(మొదటి తరువాయి)



ఆగ్రహించిన విద్యార్థులు అక్కడే ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రాళ్లు రువ్వినట్టు సమాచారం. సంధ్య థియేటర్ వద్ద తోపులాట ఘటన కేసులో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో అల్లుఅర్జున్ ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా అసెంబ్లీలో సంధ్య థియేటర్ వద్ద తోపులాట ఘటనపై రేవంత్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన అల్లు అర్జున్ తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగు తోందని, శాసనసభలో రేవంత్ చెప్పినవన్నీ అవాస్తవాలని సీఎం పేరు ప్రస్తావించకుండా చెప్పారు. తనపై ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోంద న్నారు. అల్లు అర్జున్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకో వాలంటూ కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. అల్లు అర్జున్‌కు బీఆర్ఎస్, బీజేపీ నేతలు అండగా నిలవటంతో అగ్నికి మరిం త ఆజ్యం పోసినట్లైంది. దీంతో అల్లు అర్జున్ ఇంటి వద్ద విద్యార్థి నాయకులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పలువురు ఆందోళన కారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ఈసీ సమగ్రతకు ప్రణాళికాబద్ధమైన హాని



(మొదటి తరువాయి)

చేశారు. ఇది ఎన్నికల సంఘం(ఈసీ) సంస్థాగత సమగ్రతను నాశనం చేయటానికి మోడీ ప్రభుత్వ క్రమబద్ధమైన కుట్రలో భాగమని ఆరోపించారు. ఇది రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడి అని కూడా ఖర్గే ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈసీని నిర్వీర్యం చేయటానికి మోడీ గతంలో ఎన్నికల కమిషనర్లను నియమించే సెలక్షన్ ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారని గుర్తు చేశారు. "ఇప్పుడు వారు చేసే కుట్రలు బయటకు రాకుండా మార్పులు చేస్తున్నారు. ఓటర్ల పేర్ల తొలగింపు, ఈవీఎంలలో పారదర్శకత లేకపోవటం వంటి అక్రమాల గురించి మేం ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఈసీ స్పందించలేదు. ఇప్పుడు కేంద్రం చేస్తున్న కుట్రలు బయటకు రాకుండా చేసేందుకు పోలింగ్‌కు సంబంధించిన సీసీ ఫుటేజీని, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. వీటిని బట్టి చూస్తే ఈసీ తన స్వతంత్రతను కోల్పోతున్నదని వెల్లడవుతున్నది" అని ఖర్గే అన్నారు. సీసీటీవీ కెమెరా, వెబ్‌కాస్టింగ్ ఫుటేజీలతో పాటు అభ్యర్థుల వీడియో రికార్డింగ్‌ల వంటి కొన్ని ఎలక్ట్రానిక్ పత్రాల విషయంలో ప్రజా తనిఖీని నిరోధించేందుకు ప్రభుత్వం ఎన్నికల నియమావళిలో మార్పులు చేసింది. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సిఫారసు ఆధారంగా, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ శుక్రవారం ఎన్నికల నియమావళి, 1961లోని రూల్ 93(2)(ఏ)ను సవరించింది.

# ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం

(మొదటి తరువాయి)

అవార్డు ఇది. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజకుటుంబ సభ్యులకు కువైట్ ఈ పురస్కారం అందజేస్తుంది. గతంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ బుష్ తదితరులు దీన్ని అందుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.కువైట్ పర్యటన ముగించుకుని ప్రధాని ఢిల్లీకి చేరుకున్నారు.

## శాంతికి, ప్రేమకు ప్రతిరూపం
# ప్రఖ్యాత మెదక్ చర్చి

(మొదటి తరువాయి)

పాల్గొన్నారు. మొదట రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవవర్మకు ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయకుమార్ రెడ్డి మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని తన సందేశాన్ని అందించారు. మెదక్ కాథెడ్రల్ పునాదిని 20వ శతాబ్దం ప్రారంభంలో మహా కష్టకాలంలో, కరువు వేధించిన సమయంలో నిర్మించారన్నారు. రేవరెండ్ చార్లెస్ వాకర్ తమ అపారమైన విశ్వాసంతో.. భవిష్యత్తు తరాల కోసం శక్తి సౌధంగా నిలిచే చర్చిని నిర్మించడం మెదక్ జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. గోతిక్ రివైవల్ శైలిలో నిర్మించబడిన ఈ కాథెడ్రల్, ఆసియా ఖండంలోని అతిపెద్ద చర్చిల్లో ఒకటిగా నిలుస్తోందన్నారు. 5,000 మందికి పైగా కూర్చునే సామర్థ్యం గల చర్చి, దాని అద్భుతమైన మినార్‌లు, అందమైన స్టెయిన్డ్ గ్లాస్ విండోలు, స్ఫూర్తిదాయకమైన రూపకల్పనతో, కేవలం శిల్పకళ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారని తెలిపారు. మెదక్ కాథెడ్రల్ కేవలం ఒక నిర్మాణం కాదని, ఇది క్రీస్తు బోధనలకు జీవమిచ్చే ప్రతీక అని అన్నారు. గత శతాబ్దంగా ఈ చర్చి అనేక మందికి విద్య, వైద్యం అందించిందని, లోకానికి ఆధ్యాత్మిక మార్గ నిర్దేశనం అందించిందని చెప్పారు. "నేను మిమ్మల్ని ప్రేమించినట్టే, మీరు ఒకరిని మరొకరు ప్రేమించండి" అనే క్రీస్తు బోధనకు ఈ కాథెడ్రల్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ శతాబ్ది ఉత్సవం, మరొక శతాబ్దపు సేవ, విశ్వాసం, పరివర్తనకర ప్రభావానికి నాంది కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. అందరి జీవితాల్లో శాంతి, అభివృద్ధి, విజయాలు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి దానకిషోర్, అదనపు కలెక్టర్ నగేష్, ప్రెస్ బ్రీటర్ ఇన్‌చార్జి శాంతయ్య, చర్చి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, వృద్ధుల స్కీంలపై కేజ్రీవాల్ కీలక ప్రకటన

(మొదటి తరువాయి)

రూ.1,000 నుంచి రూ.2,100కు పెంచుతామని కేజ్రీవాల్ తెలిపారు. ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈవివరాలను ఆయన చెప్పారు. ఈ స్కీంకు అప్లై చేసేందుకుగానూ ఓటరు గుర్తింపు కార్డును చూపిస్తే సరిపోతుందన్నారు. 60 ఏళ్లకు పైబడిన వారికి ఉచిత చికిత్సను అందించేందుకు ఉద్దేశించిన సంజీవని యోజనకు కూడా సోమవారం నుంచే ఇంటింటికి వెళ్లి దరఖాస్తులను స్వీకరిస్తామని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ గుణపాఠం తప్పదు

(మొదటి తరువాయి)



వేటికీ సమాధానం చెప్పకుండా దాట వేశారని విమర్శించారు. "ఎన్నికలకు ముందు అందరికీ అన్నీ.. ఎన్నికలయ్యాక కొందరికే కొన్ని" అంటూ ఉద్యోగులు, ఐటీ, పాన్‌కార్డు హౌల్డర్లకు కటింగ్‌లు పెట్టి ఏదో రకంగా తప్పించుకోవాలన్న ఎజెండా తప్ప ప్రభుత్వానికి రైతులపట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సన్నాలకు రూ.500 బోనస్ పేరిట మొత్తం సీజన్లో రూ.700 కోట్లు చెల్లించి, రూ.7,500 కోట్లకు ఎగనామం పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన రైతు భరోసాను డిసెంబర్ 9న చెల్లిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఏడాది గడిచినా అడుగు ముందుకు వేయలేదనీ, ఇప్పుడేమో మళ్లీ సంక్రాంతి తర్వాత అంటూ దాటవేస్తోందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను రైతు భరోసాపై నిలదీయాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ విషయంలోనూ రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.73 వేల కోట్ల రైతుబంధు మొత్తంగా బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రూ.లక్ష కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని చెప్పారు. "రైతుబంధు లబ్దిదారుల్లో 80 శాతం దళిత, గిరిజన, బహుజన రైతులే వున్నారు. పదెకరాల పైబడి వున్న రైతులు 1.3 శాతం మంది మాత్రమే. వాస్తవాలను కప్పిపుచ్చి రైతుబంధు మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు! పంట పెట్టుబడి రైతు హక్కు. రైతుకు ఏమిచ్చినా, ఎంతిచ్చినా తక్కువే! విత్తు వేసిన నాటి నుంచి పంట అమ్మేదాకా భరోసా లేదు. రాష్ట్రంలో 47 శాతం మందికి ఉపాధినిచ్చే పెద్ద పరిశ్రమ వ్యవసాయం! రెతులు, రైతు కూలీల బతుకు బాగుండాలంటే వ్యవసాయానికి సబ్సిడీలు ఇవ్వాలి" అని కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు.

https://www.tharangalu.com/e-paper

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

## విలేకర్లు కావలెను

మహబూబాబాద్, కురవి,డోర్నకల్, గూడూర్,
కొత్తగూడ, చిన్నగూడూర్,నెల్లికుదురు,
మరిపెడ, నర్సింహుల పేట, పెద్దావంగర,
బయ్యారం, గార్ల, దంతాలపల్లి, గంగారం,
ఇనుగుర్తి, సీరోల్ మండలాల లో
తరంగాలు జాతీయ దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.



https://www.tharangalu.com /e-paper

9494923460

జాతీయ దిన పత్రిక

తరంగాలు

Tharangalu Daily News Paper ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

ఎడిటర్ & చైర్మన్ గడ్డం నాగరాజు

# అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు అఖిలపక్షపార్టీలు ఖండన!

**-అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని కోరుతూ ఖమ్మంలో అఖిలపక్ష పార్టీల నిరసన ప్రదర్శన**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ చేసిన అవమానకర వ్యాఖ్యలను అఖిలపక్ష పార్టీలు ఖండిరచాయి. పార్లమెంటులో అమిత్ షా ఇష్టారాజ్యంగా మాట్లాడారని, అమిత్ షా వైఖరి రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే భర్తరఫ్ చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. ఆదివారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యాన ఖమ్మంలోని ధర్నా చౌక్ నుండి జిల్లా పరిషత్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం జరిగిన నిరసన సభలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, యం.యల్. మాస్ ల్కెన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు, భాగం హేమంతరావు, సి.వై.పుల్లయ్య, ఎస్.డి.హూస్సేన్‌లు మాట్లడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అమిత్‌షా హెూంమంత్రి అయ్యారని గుర్తు చేశారు. దేశంలో కులం, మతం, ప్రాంతం ఆధారంగా సమాజ మనుగడ ఉండకూడదని అంబేద్కర్ భావించారనీ, ఆమేరకు రాజ్యాంగంలో రక్షణలు ఏర్పాటు చేశారని వివరించారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, పేదలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే రక్షణగా ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల కోసం ఏది పడితే అది రాజ్యాంగ సభలో మాట్లాడటం అమిత్ షా అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ పేరును పలకటం ఫ్యాషన్ కాదని, అది సమానత్వం, స్వాతంత్ర్యం, సామాజిక మార్పుకు ప్రతీక అని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశంలో హిందూ మతోన్మాదంతో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని, దాని ఆనవాళ్ళు లేకుండా చేయాలని అనేక ఎత్తుగడలు వేస్తూ ఏదో ఒక రూపంలో దళితులు, మైనార్టీలు, ప్రశ్నించే వారిని అణచివేస్తూ హిందూత్వ విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి, అధికారంలోకి వచ్చిన బిజెపి నేడు అంబేద్కర్ పేరు ఎత్తుగూడదని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషించడానికి అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరూ ఖండిరచాలన్నారు. రాబోయే కాలంలో దళితులు, బహుజనులు, మైనార్టీలు, ప్రశ్నించేవారు పెను ప్రమాదాన్ని ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, సిపిఐ నాయకులు దండి సురేష్, శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తాటి నిర్మల, ఎం.ఎల్.మాస్‌ల్కెన్ నాయకులు ఆవుల అశోక్, , ఎం.సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మెరుగు సత్యనారాయణ, సిఐటియు నాయకురాలు పిన్నింటి రమ్య, ఖమ్మం 1టౌన్ కార్యదర్శి ఎస్.కె.నాగుల్‌మీరా, 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# బీజెపిలో చేరిక



**నర్సంపేట డిసెంబర్ 22 తరంగాలు:**
నర్సంపేట పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వీరికి రాణా ప్రతాప్ బిజెపి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బీజేపీతోనే దేశాభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ప్రధాని మోడీ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలోకి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత తో పాటు పలువురు ఉన్నారు.

# ఉద్దేశపూర్వకంగానే అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేసిన అమీషా

**-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**



**జఫర్గడ్ డిసెంబర్ 22(తరంగాలు):**
అంబేద్కర్ పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఉద్దేశ్య పూర్వకంగానే అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా వాక్యాలను ఖండిస్తూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ ఇప్పుడు ఈ దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మాన్ని శాస్త్రాన్ని రాజ్యాంగంలో చో అమలు చేయాలని కుట్రలో భాగంగానే అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా, ఈ దేశ ప్రజలను అవమానించేలా, పార్లమెంటు నిస్సిగ్గుగా మాట్లాడాలని విమర్శించారు. బీహార్ అంబేద్కర్ ఆనాడే మన సంస్కృతిని వ్యతిరేకించి ఇది అమలు జరుగుతే అణగారిన వర్గాల స్థితిగతులు మరింత దయనీయంగా మారుతాయని ప్రజలను మేల్కొల్పడం కోసం తాను స్వయంగా మన సంస్కృతిని తగలబెట్టారని అన్నారు. దీన్ని జీర్ణించుకోలేని ఆర్ఎస్ఎస్ బిజెపిలో అంబేద్కర్ అన్న గిట్టడం లేదని, హిందుత్వ భావాజాలాన్ని ప్రజల్లోకి నొప్పించడం వీలు కావడం లేదని కుట్ర బుద్ధితో ఇలాంటి వ్యాఖ్యలు చేసి దేశ ప్రజల మధ్య విభజన రేఖలు గీసి రెచ్చగొట్టి మత కల్లోలాలు సృష్టించి పగ్గం గడుపుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్ , ఏం పెల్లి అజయ్, రాజు , గబ్బెట కొమురయ్య, సాకి నరసింగం, ఎర్ర రవి, శోభ ,కొమురయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్మృతులు ఎంతో గొప్పవి అవి మరువలేనివి





**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**






**జఫర్గడ్ డిసెంబర్ 22 (తరంగాలు):**
ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతంగా స్థిరపడిన ప్రతి పూర్వ విద్యార్థి స్పందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. జఫర్ గడ్ మండలం కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల స్వర్ణోత్సవ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలను పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో పూర్వ విద్యార్థులు తమవంతు ఆర్థిక సహాయం అందించి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల 1974లో ఏర్పాటు అయిందన్నారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అప్పటి నుంచి నేటి వరకు పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈ స్వర్ణోత్సవ సంబరాలను జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బాల్య స్మృతులు ఎంతో గొప్పవని అవి మరువలేనివి అని అన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు, విద్య బోధనకు ఉపయోగపడే ఉపకరణాలు , విద్యార్థులకు ఉపయోగపడే ఇతర కార్యక్రమాలను చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా కూనూరు పాఠశాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి 12 కంప్యూటర్లను అందజేస్తానని తెలిపారు. విద్యార్థులకు టెక్నాలజీని పరిచయం చేయడంతో పాటు వారిని అందులో నిష్ణాతులు చేస్తే పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుంటారని పేర్కొన్నారు. త్వరలో పాఠశాలకు కాంపౌండ్ వాల్ తో పాటు సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ అదనపు గదుల నిర్మాణం కొరకు మంజూరు ఇస్తానన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలకు మిని బస్సును ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకుంటూ వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. కూనూరు గ్రామం అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన తర్వాత కూనూరుకు బ్రిడ్జిలు ఏర్పాటు చేశానని, సబ్ స్టేషన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ లతోపాటు సిసి రోడ్లను అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు నాగమల్ల అశోక్, వాసు, జితిన్, ఆకుల కుమార్, అజేయ్,స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు, జైపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన సాగరం గ్రామస్తులు



**జఫర్గడ్ డిసెంబర్22( తరంగాలు ):**
మండలంలోని సాగరం గ్రామస్తులు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినారు. అనంతరం వారు గ్రామంలో ఉన్న సమస్యలను చెప్పారు. బిసి కాలనీ నుండి స్మశాన వాటిక వరకు సిసి రోడ్డు,అదేవిధంగా ఎస్సీ కాలనీ నుండి సి సి రోడ్డు స్మశాన వాటిక వరకు,అలాగే గ్రామపంచాయతీ కొత్త భవనం కావాలి అని ఎమ్మెల్యే దానికి వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యూవజన నాయకులు తీగల నాగరాజు, మండల మహిళా అధ్యక్షురాలు, రమాదేవి, కాంగ్రెస్ నాయకులు కత్తుల సుమన్, బొజ్జ అరుణ్ కుమార్, తాటికాయల చేతన్, స్వామి, ఎలేంద్ర, మౌనిక, సరస్వతి,వీరమని,బాలరాజు,మౌనిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మఠంపల్లి ఎస్సై ని సన్మానించిన యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మఠంపల్లి, తరంగాలు ప్రతినిధి**
నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మఠంపల్లి ఎస్ ఐ శ్రీ పి బాబు ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన హుజూర్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం వీరయ్య యాదవ్, మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వెంకట్ రెడ్డి,మఠంపల్లి మండల మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే సలీం, కాంగ్రెస్ పార్టీ యాతవాకిళ్ళ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు




కాసాని వెంకటాచారి, యాతవాకిళ్ళ గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల అంజి యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జక్కుల గురవయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొమ్మకంటి వెంకటేశ్వర్లు యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పులి రవి తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



**కేసముద్రం,డిసెంబర్ 22, (తరంగాలు)**
మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో ఆదివారం ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ప్రపంచంలో మేటి గణిత మేధావిగా గుర్తింపు పొందిన వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని అన్నారు.నిత్యజీవితంలో ప్రతి వ్యవస్థ గణితంతో ముడిపడి ఉంటుందని,అన్ని గణితానికి సంబంధించిన మూలాల నుంచి రూపొందించబడ్డాయి అన్నారు. విద్యార్థులు గణితంపై ఎక్కువ మక్కువ పెంచుకోవాలన్నారు. నిరంతరం సాధన చేస్తే గణితం సులభంగా అవుతుందన్నారు.గణితంలో నైపుణ్యం పెంపొందించుకుంటే ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్ ,విద్యార్థులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ ఆంగోతు రవి భౌతిక దేహానికి నివాళులర్పించిన

**-వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా...**





**వర్ధన్నపేట ప్రతినిధి, 22డిసెంబర్, తరంగాలు :**
వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండా కు చెందిన మాజీ సర్పంచ్ ఆంగోతు రవి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆదివారం రవి భౌతిక దేహాన్ని సందర్శించారు. అనంతరం మృతుడి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పిఏస్సిఎస్ చైర్మన్ తో పాటు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎల్లెందర్ రెడ్డి, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ముందంజలో ఉండాలి



**కేసముద్రం,డిసెంబర్ 22, (తరంగాలు)**
పద్మశాలీలు రాజకీయంగా,ఆర్థికంగా ముందంజలో ఉండాలని చిలకమారి వెంకటేశ్వర్లు(పబ్లిక్ ప్రాసిక్యూటర్) అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో మండల పద్మశాలి సంఘ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సామల నర్సయ్య అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమారి వెంకటేశ్వర్లు హాజరై పద్మశాలీలు ఐకమత్యంతో సంఘ అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సామల ఉపేందర్,కార్యదర్శి అనుమాండ్ల సమ్మయ్య,కోశాధికారి మామిడాల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు చిట్యాల వీరన్న,యూత్ అధ్యక్షులు చలమల్ల కిరణ్,భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ సామల రమేష్,సహాయ కార్యదర్శి అందె సాంబయ్య,పట్టణ ఉపాధ్యక్షుడు సామల లింగమూర్తి,కార్యదర్శి మాద కుమార్,కోశాధికారి మిడతన ప్రకాష్,కుసుమ సాంబమూర్తి,గుండు శ్రీనివాస్,శంకర్ లింగం,కుల బంధువులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రవి భౌతిక దేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి





**వర్ధన్నపేట,22డిసెంబర్, తరంగాలు:**
డీసీ తండా మాజీ సర్పంచ్ అంగోతు రవి భౌతిక దేహానికి వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి, బాధ్యత కుటుంబ సభ్యులు పరామర్శించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీ తండాకు చెందిన మాజీ సర్పంచ్ అంగోతు రవి అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు మృతుడి స్వగృహానికి చేరుకొని రవి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైదం బుచ్చిమల్లు,కొండేటి మధుకర్, తూల్ల రవి,మల్లు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా రాజీనామా చేయాలి

**-సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి**



**వరంగల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22,(తరంగాలు)**
కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని సీఐ టీ యూ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు.సిఐటియు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్లో రాజ్యాంగం మీద చర్చ జరుగుతుంటే అమిత్ షా పార్లమెంట్లో పదేపదే అంబేద్కర్ పేరును ఉత్తరించడము ఫ్యాషన్ అయిపోయిందని అంబేద్కర్ పేరు కాదు దేవుణ్ణి తలుచుకుంటే పుణ్యం వస్తది స్వర్గానికి పోతారని వ్యంగ్యాస్త్రాలతో మాట్లాడడం సిగ్గుచేటన్నారు.భారత దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో రాజ్యాంగాన్ని చట్టాలను నిర్మించిన ఒక గొప్ప మేధావిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.ఈ పది సంవత్సరాల కాలంలో మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చి ఈ దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ కొత్త రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టాలని చూస్తున్నారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఎన్నికల్లో గెలిచి ఆయనపైనే విమర్శ చేయడం మనువాద సిద్ధాంతం అహంకారమని అన్నారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా నాయకులు జీ ఓదెలు,టీ రత్నం,కె స్వప్న,కె రఘుపతి,వి మాధవి,ఎం లావణ్య,ఎండీ మున్ని, డీ రమేష్,ఏ యాదగిరి, కె కీలాశం, సారంగపాని, రాఘవ రెడ్డి,రాజు,రజిని,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సాక్షిగా అంబేత్కర్ పై అమిత్ షా చేసిన అవమాన కర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-ప్రజా సంఘాల ఐక్య వేదిక**



**సూర్యాపేట, జిల్లా బ్యూరో డిసెంబర్ 22,(తరంగాలు)**
పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా ఉద్దేశ్యపూర్వకంగానే అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడినట్టు ఉందని, ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని ప్రజా సంఘాల ఐక్య వేదిక మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నారు.సూర్యాపేట పట్టణంలో ఖమ్మం క్రాస్ రోడ్ లో గల అంబేద్కర్ విగ్రహం ముందు అమిత్ షా వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టినారు. అంబేద్కర్ ను అవమానించడం అంటే భారత రాజ్యాంగాన్ని అవమానించినట్టే అన్నారు. రాజ్యాంగ లక్ష్యాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం లాంటి ఆదర్శలను అవమానించినట్టే అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు బి. జె. పి. పార్టీ కి కూడా నష్టం కలిగించడం తథ్యం అన్నారు.వెంటనే అమిత్ షా ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రముఖ న్యాయవాది లింగంపల్లి భద్రయ్య, రేపాక లింగయ్య, పుప్పాల వీరన్న, చామకూరి నర్సయ్య, అబ్దుల్ కరీం, నారబోయిన వెంకట్ యాదవ్,కునుకుంట్ల సైదులు, మట్టిపల్లి సైదులు,కంబాల పల్లి శ్రీనివాస్ బి వెంకటేశ్వరా రావ్, కె యోగానంద్, బండారు శ్రీను,పుప్పాల రవి కుమార్, పబ్బతి వెంకటేశ్వర్లు, పంతం నర్సయ్య, జి. వెంకటేశ్వర్లు, వీరబోయిన రమేష్ ,డి. లాలయ్య మట్టిపల్లి సైదులు, కె యోగానంద్, కె వేణు, బి క్రాంతికుమార్, దామల్ల వెంకన్న,డి. మహేష్, నాయకపు పరమేష్, ఎం. నాగయ్య, ఎస్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాందేడ్ నుంచి నల్లగొండకు బెల్లము అక్రమ రవాణా..

**-బెల్లం లారీని పట్టుకున్న ఎక్సైజ్ డిటిఎఫ్ పోలీసులు**
**-రూ. 3.10 లక్షల విలువ చేసే బెల్లం స్వాధీనం**
**-మూడు వేల క్వింటాళ్ల బెల్లం 100 కిలోల ఆలమును స్వాధీనం.**



**సూర్యాపేట, జిల్లా బ్యూరో డిసెంబర్ 22,( తరంగాలు)**
మహారాష్ట్ర నాందేడ్ నుంచి నల్లగొండ,సూర్యాపేట తొర్రూర్ ప్రాంతాలకు నాటు సారా తయారీ కోసం అక్రమంగా తరలిస్తున్న బెల్లాన్ని ఎక్సైజ్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు.నాందేడ్ నుంచి పిట్లం మెదక్ సిద్దిపేట జనగామ తిరుమలగిరి తొర్రూర్ మహబూబ్ ప్రాంతాలకు లారీలో బెల్లాన్ని తరలిస్తున్నారని సమాచారం అందుకున్న నల్లగొండ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సీఐ మల్లయ్య బృందం ఈ లారీని తిరుమలగిరి ప్రాంతంలో పట్టుకున్నారు.లారీలో 3000 కేజీల బెల్లం 100 కేజీల ఆలం 20 లీటర్ల నాటు సారా ఉంది. ఈ బెల్లం విలువ రూ. మూడు లక్షల పదివేలుగా ఉంటుందని అంచనా వేశారు.నాటు సారా తయారీకి బెల్లం సప్లయర్గా కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన వినీత్ నాందేడ్ నుంచి లారీలో బెల్లాన్ని పంపించిన లారీ యజమాని, బెల్లాన్ని లారీలో తీసుకువచ్చిన లారీ డ్రైవర్ షేక్ ఫరూక్ పై కేసు నమోదు చేశారు.బెల్లాన్ని పట్టుకున్నటువంటి టాస్క్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ నల్లగొండ శ్రీనివాసరెడ్డి అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, సూర్యాపేట ఈఎస్ఆర్ లక్ష్మణ్ నాయక్ అభినందించారు.

# విచ్చలవిడిగా ఇసుకసురుల దందా





**-నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో ఎంచక్కా రవాణా**
**-నిద్రమత్తులో రెవెన్యూ అధికారులు**

**కేసముద్రం, డిసెంబర్ 22,( తరంగాలు)**
సొంత ట్రాక్టర్ కలిగి ఉండి,పేరు పలుకుబడి కలిగి ఉన్న నాయకులతో మంచి పరిచయం ఉంటే చాలు ఇసుక దందా రాత్రి పగలు అని తేడా లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఏదేచాగా సాగుతున్న ఇసుక రవాణా దందా.... ఇసుకసురుల ఇసుక ట్రాక్టర్ లను ఏ అధికారి కూడా తనిఖీ చేయకుండా అటుపక్కే ముఖం చూపించకుండా ఏమీ తెలియనట్టు ఉంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు .ఒకవేళ ఎవరైనా ఆపిన తెలిసిన నాయకులతో అధికారులకు వారి పలుకుబడిన ఉపయోగించి ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ వాహనాలను విడిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.ఇలాంటి సంఘటనలు ప్రతిరోజు కేసముద్రం ఇనుగుర్తి మండల కేంద్రాలలో చోటు చోటు చేసుకుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..ఇసుకను సమీప వాగుల నుండి నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో రాత్రి పగళ్ళు అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తూ అవసరమైన వారికి 5000/- నుండి 6000/- వరకు అమ్ముకుంటూ సొమ్ము సొమ్ము చేసుకుంటున్నారని. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఇసుక ట్రాక్టర్ లను పట్టుకొని సీజ్ చేసిన సంఘటనలు ఇప్పటివరకు జరగలేదని పలువురు ఆశ్చర్యం వ్యక్త పరుస్తున్నారు. కొంతమంది ఇసుక సురులు తమ పలుకుబడి తో పైరవీలు చేసిన వారి దంతాలకు అడ్డు రాకుండా ముడుపులు ముట్ట చెబుతున్నారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఎదోచ్ఛగా ఇసుక దందా లు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై రెవెన్యూ అధికారులపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ప్రజలు చర్చ నీ అంశంగా భావిస్తున్నారు..ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న బడా బాబులపై అదేవిధంగా వారికి సహాయ సహకారాలు అందిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు.

**-దేవాలయం లో మౌళిక వసతులు కల్పించాలి.**
**-జై గౌడ సంక్షేమ సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్.**



**సూర్యాపేట,జిల్లా బ్యూరోడిసెంబర్ 22,( తరంగాలు)**
సూర్యాపేట పట్టణం లోని తాళ్ల గడ్డ లోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో శనివారం గౌడ సంగం కుల పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయం లో కుల పెద్దలు దేవాలయం చైర్మన్ బైరు వెంకన్న గౌడ్, లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరికుంట్ల లింగయ్య జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కేక్కి రేణి నాగయ్య తో కలిసి పూజలు చేశారు.ఈ సందర్బంగా పంతంగి వీరస్వామి గౌడ్ అయన మాట్లాడుతు సూర్యాపేట పట్టణనికి చెందిన ఐతగాని మల్లయ్య కుమారుడి వివాహ మహోత్సవం సందర్బంగా దేవాలయం లో తోరణాలతో అలంకరణ చేసి కుల పెద్దలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించిన్నట్లు చెప్పారు. ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.దేవాలయం లో భక్తుల సౌకర్యర్థం మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ను కోరారు.ఎంతో పేరు గాంచిన ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధి లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఐతగాని మల్లయ్య కుమారుడు డాక్టర్ సందీప్ గౌడ్ వివాహ మహోత్సవం సందర్బంగా అయన నివాసంలో మామిడి తోరణాల అలంకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ గుడి చైర్మన్ బైరు వెంకన్న గౌడ్ సూర్యాపేట లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరికుంట లింగయ్య జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కెక్కిరేణి నాగయ్య గౌడ్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్,బూర బాల సైదులు గౌడ్, కెక్కిరేణి ఆనంద్ గౌడ్,రాపర్తి రాము,నర్సింగ్ నాగరాజు,రాపర్తి సైదులు,బైరు నాగరాజు,కెక్కిరేణి యాదగిరి,రాపర్తి జానయ్య, దుర్గయ్య, రమేష్, లక్ష్మయ్య, సైదులు,నాగరాజు, నాగేందర్,సైదులు, పాపయ్య,రమేష్, పర్శి, దేవేందర్, నగేష్,మహేష్,అంజయ్య,పాల సైదులు,మరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కొండపై అన్నమయ్య గృహాన్ని విగ్రహాన్ని,హనుమంతుని విగ్రహాన్ని నిర్మించాలి

**-వరంగల్ జిల్లా అధ్యక్షురాలు గుండెబోయిన అరుణ**



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 22 (తరంగాలు)**
రంగశాయిపేట రామాలయం వద్ద వరంగల్ జిల్లా భజన మండలి కోలాటం సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లాలోని భజన మండలి కోలాట సభ్యులు పాల్గొన్నారు,శ్రీ శ్రీ అన్నమయ్య కళామండలి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు గుండెబోయిన అరుణ మాట్లాడుతూ ఈ నెల 4న టిటిడి పాలకమండలి సమావేశం ఉన్నందున వారికి డిమాండ్లను విన్నవించారు తిరుమల కొండపై అన్నమయ్య గృహాన్ని,విగ్రహాన్ని,హనుమంతుని విగ్రహాన్ని కూడా నిర్మించాలి అని వారు కోరారు అలాగే ప్రతి జిల్లాలో కోలాటం భజన నేర్పిస్తున్న గురువులకు పదివేల రూపాయల పారితోషికం ఇవ్వాలని విన్నవించారు ఇప్పటికే వరంగల్ జిల్లాలో గ్రామ గ్రామానికి వెళ్లి మన హిందూ ధర్మం లో భాగంగా కోలాటం భజన నేర్పించడం జరుగుతుంది టిటిడి వారు సహకరించినట్లయితే ఇంకా పెద్ద ఎత్తున హిందూ ధర్మాన్ని కాపాడడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బర్ల అర్చన ఉపాధ్యక్షురాలు వానమామలై శ్రీదేవి,మండల అధ్యక్షురాలు తిప్పని స్వరూపా, మండల ఉపాధ్యక్షురాలు కోడిపాక రమ,జిల్లా సహకార కార్యదర్శి రాజేశ్వరి,మండల సహకార కార్యదర్శి కోడిపాక రమాదేవి పాల్గొన్నారు

# రైతులకు అండగా నాగ నాయక్



**మఠంపల్లి, తరంగాలు ప్రతినిధి**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండా గ్రామ గిరిజన రైతులకు వేములూరి ప్రాజెక్టు కాలువ ద్వారా నీళ్లు రాకుండా నాసు అడ్డుపడడంతో రైతుల పొలాలకు నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారు. రైతుల ఇబ్బందులను గమనించిన మంచ్య తండా కాంగ్రెస్ పార్టీ నాయకులుమలోత్ నాగ నాయక్ వెంటనే స్పందించి మా గిరిజన రైతులు ఇబ్బందులు పడకూడదని తన సొంత ఖర్చులతో జెసిబి ని తెప్పించి కాలువలో ఉన్న నాసుని తీయించడం జరిగింది. తమ సమస్యపై స్పందించిన మాలోతు నాగ నాయక్ నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈయొక్క కార్యక్రమంలో మాలోతు నాగ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గిరిజన రైతులు పాల్గొన్నారు.

# మోషే బెతస్థ ప్రార్ధనా మందిరం లో క్రిస్మస్ వేడుకలకు ఖమ్మం ఎం పి ని ఆహ్వానించిన

**-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**



**పాలేరు ఆర్సీ.22డిసెంబర్ (తరంగాలు).**
ఖమ్మం రూరల్ మండలం,ఎదులపురం గ్రామపంచాయతీ,వరంగల్ క్రాస్ రోడ్ లోని మోషే బేతస్థ ప్రార్ధనా మందిరం లో క్రిస్మస్ వేడుకలకు ఖమ్మం ఎం పి ని ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్మస్ వేడుకలకు ఈ నెల 25 న ముఖ్య అతిథిగా హాజరు కావాలని. ఆహ్వాన పత్రిక ను అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ .మరియు ప్రార్ధనా మందిర కమిటీ.వారి తో పాటు ఖమ్మం జిల్లా నాయకులు కొప్పుల.చంద్రశేఖర్,ఖమ్మం రూరల్ మండల నాయకులు కొక్కు.రాజు,శేష్ రెడ్డి,రామారావు,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మ కు హాజరైన పెద్ది



**నర్సంపేట డిసెంబర్ 22 తరంగాలు:**
మండలంలోని దాసరి పల్లె గ్రామానికి చెందిన డా. కట్ల జయేందర్ రెడ్డి తల్లి కట్ల సౌందర్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆదివారం సౌందర్య దశదిన కర్మకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వెల్దండలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



**వెల్దండ, డిసెంబర్ 22,( తరంగాలు)**
వెల్దండ మండల కేంద్రంలో సెమి క్రిస్మస్ చర్చ్ లో ఈరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ సభ్యులు బాలాజీ సింగ్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, ఎర్ర శీను, రసీదు తదితరులు పాల్గొన్నారు.కేక్ కట్ చేసి, సెమి క్రిస్మస్ వేడుకలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాజర్ జాషువా, పాస్టర్ సురేష్, గోరేటి కృపానందం, గోరేటి సుధాకర్, ఆలూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**-సీపీఎం పార్టీ మహిళా నాయకులు**



**చెన్నూరు, డిసెంబర్ 22. (తరంగాలు)**
పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ను అవమానపరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను బర్తరప్ చేయాలని ఆదివారం రోజున చెన్నూరు మండల సీపీఎం పార్టీ మహిళా నాయకులు పట్టణంలోని పద్మనగర్ కాలనీలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు సామల ఉమారాణి మాట్లాడుతూ, అంబేద్కర్ను పదేపదే తలచడం ఎందుకు ఏడుసార్లు దేవుని స్మరిస్తే స్వర్గం పోతారని అమిత్ షా మాట్లాడడం యావత్తు భారతదేశ ప్రజానీకాన్ని అవమానపరిచే విధంగా ఉందని, అంబేద్కర్ రాజ్యాంగం రాయడం ద్వారానే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కు, చదువుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని, ఈరోజు ప్రపంచమే ప్రపంచ మేధావిగా గుర్తించినప్పటికీ దేశ మంత్రి స్థాయిలో ఉండి అలా మాట్లాడడం సిగ్గుచేటని, ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా ఆయనపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి, భర్తరఫ్ చేయాలని లేనియెడల ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కరీంబి, జడల యామిని, స్వర్గం మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## చిరకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోయే నాయకుడు గడ్డం వెంకటస్వామి

**-అయిత హేమంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు**





**చెన్నూర్, డిసెంబర్ 22. (తరంగాలు)**
తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసి ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే నాయకుడు దివంగత నేత కాకా వెంకటస్వామి అని చెన్నూరు కాంగ్రెస్ నాయకుడు అయిత హేమవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున కాకా వెంకటస్వామి 10వ వర్ధంతిని పురస్కరించుకొని చెన్నూర్ పట్టణ కేంద్రంలోని అన్నపూర్ణ అనాధాశ్రమంలో అన్నదానం మరియు అనాధలకు దుపట్ల పంపిణీతో పాటు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు మరియు దుపట్ల పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి చేసిన సేవలు మరువలేనివని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు నియోజకవర్గంలో కొనసాగుతున్నాయని హేమవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్ణ సాగర్ రావు, ముత్యాల బాప గౌడ్, మహేష్ తివారి, రాజమల్ల గౌడ్, పాతర్ల నాగరాజు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభించిన మాజీ ఎంపీపీ కందగట్ల. కళావతినరహరి



**తరంగాలు /సంగెం**
ప్రాణస్వి న్యూట్రిషన్ సెంటర్ ను కుంటపల్లి గ్రామ పంచాయతీ దగ్గర ప్రారంభించిన కందగట్ల. కళావతినరహరి ఈ సందర్భంగా మాట్లాడుతూ.
ప్రస్తుత రోజుల్లో మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల మానవ శరీరానికి పోషకహారాలు సరిగా అందక దీర్ఘకలీక వ్యాధులకు గురివుతున్నారు.కావున హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ ద్వారా శరీరానికి కావలసిన సరి అయిన పోషకాలు అంది సంపూర్ణమైన ఆరోగ్యన్ని క్రమంగా సాధించవచ్చు అని తెలియచేసారు.నాగసాని. రఘునాథం మాట్లాడుతూ హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ గత నలుబై ఐదు సంవత్సరాల నుండి వివిధ రకాల ఆరోగ్యరూగ్మాతలకు ఒక కోర్స్ తీసుకోవడం ద్వారా దివ్య ఔషాదం గ పనిచేస్తు ఇది ఒక కలియుగ సంజీవని గా ప్రతి ఒక్కరికి లైఫ్ కొచ్ సలహాలు సూచనలు పాటిస్తూ మెరుగైన ఆరోగ్యాన్ని సాధించవచ్చు అని తెలియచేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమలో క్లబ్ ఇంచార్జ్ అడ్డగట్ల శారదారఘుపతి కూంటపల్లి మాజీ సర్పంచ్ కావటి. వెంకటయ్య,కొత్తగూడెం మాజీ సర్పంచ్ వాసం. రజితసాంబయ్య మరియు ఎలుగోయా. లింగయ్య, జగన్నాధం, మొగిలయ్య, రౌతు. నర్సయ్య, దానం. స్వామి, జున్న. రాజమల్లు, పెంతల. ప్రతాప్, కావటి. రాజు, జక్క. వీరాస్వామి, దుండి. సుధాకర్, గోపతి. రాజు, సారంగం, ఎల్లాస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 57వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ టీయూఎఫ్ఐడీసీ రూ.100 కోట్ల నిధులతో ఖమ్మం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. దీన్లో భాగంగా చారిత్రక ఖిల్లా అభివృద్ధికి రూ.15 కోట్లతో రోప్ వే నిర్మాణం చేపడతామన్నారు. వీటికి అదనంగా మరో 15 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి అడిగామన్నారు. తద్వారా నగర ప్రజలతో పాటు చుట్టుపక్కల వారికి పర్యాటకంగానూ అనువుగా ఉంటుందన్నారు. దీనికి తోడు వెలుగుమట్ల అర్బన్ పార్కు 550 ఎకరాలను పూర్తిగా అభివృద్ధి చేసి భవిష్యత్తులో దానిని జంతుప్రదర్శనశాలకు అనువుగా మార్చనున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. నగరంలో క్రీడల అభివృద్ధి కోసం ఆధునిక సింథటిక్ రన్నింగ్ ట్రాక్ కు 8.5 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దీంతోపాటు నగరంలో మోడరన్ శ్లాటర్ హౌస్ నిర్మాణం కోసం రూ. 8 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాపర్తి నగర్ నుంచి డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్డు కోసం రూ.1.15 కోట్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వీటితోపాటు నగరంలోని అన్ని డివిజన్లలో పలు రోడ్లు డ్రైన్ల నిర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయించి, పనులు కూడా మొదలుపెట్టినట్టు మంత్రి తుమ్మల పేర్కొన్నారు.రూ.220 కోట్లతో తాగునీటి సరఫరా పథకం మంజూరు.. ఖమ్మం నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని వారి దాహార్తిని తీర్చడం కోసం రూ .220 కోట్లతో తాగునీటి సరఫరా అభివృద్ధి పథకం మంజూరు చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీనిలో భాగంగా రెండు కోట్ల 60 లక్షల లీటర్ల సామర్థ్యం గల 18 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపడతామన్నారు. దీంతోపాటు నగరంలో అంతర్గతంగా 200 కిలోమీటర్ల పైప్ లైన్ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఫలితంగా 23,200 కొత్త నీటి కుళాయిల మంజూరుకు అవకాశం లభిస్తుందన్నారు.రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థకు శ్రీకారం ఖమ్మం నగరంలో అమృత్ పథకం కింద రూ. 249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.ఈ పథకం ఇప్పటికే మంజూరు అయిందని పనులు త్వరలో మొదలుపెట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతోపాటు రానున్న రోజుల్లో సమగ్ర భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణం కోసం,వరద నివారణ చర్యల డిపిఆర్లు తుది దశలో ఉన్నట్లు వెల్లడించారు. వీటితోపాటు మున్నేరు వరద బారిన పడకుండా అవసరమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సంప్రదించి నిపుణుల కమిటీకి పంపినట్లు వెల్లడించారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా కాకా వెంకటస్వామి వర్ధంతి వేడుకలు



**చెన్నూర్, డిసెంబర్ 22. (తరంగాలు)**
తెలంగాణ విద్యార్థుల పాఠ్యంశాలలో ఉద్యమ నేత, మాజీ కేంద్ర మంత్రి కాకా కీ శే గడ్డం వెంకట స్వామి జీవిత చరిత్రను ముద్రించి అయన స్ఫూర్తిని దేశానికీ తెలియచేయలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆదివారం కాకా వర్ధంతి సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్థానిక నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను పునికి పుచ్చుకున్న కాకా కార్మికుల పాలిట దైవంగా మారారని అన్నారు. కార్మికుల కోసం వేల గుడిసెలు వేపించి గుడిసేల వెంకటస్వామి గా, తెలంగాణ ప్రజలకు తానే పెద్ద దిక్కుగా నిలబడి కాకా గా పేరు పొందారని అన్నారు. ఉద్యమ నాయకులందరు కాకా వారసులేనని, తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి అయన చేసిన సేవలు చిరస్మరనీయం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర కృష్ణ గౌడ్, ముంజం బొందయ్య, గాళ్ళపల్లి సమ్మయ్య, చల్లా రాంరెడ్డి, బేర రాజు, బేర బానేష్, రావుల బాపు, ముంజం పోచం, చెవు మహేష్, తదితరులు పాలుగోన్నారు.

## జీసస్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ వారి గ్రాండ్ సెమీ క్రిస్మస్ పండుగ

**-పాస్టర్ బి.ఆదాం (అప్పారావు)**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
శనివారం రాత్రి జీసస్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ వారి సెమీ క్రిస్మస్ పండుగ పాస్టర్ బి.ఆదాం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సదాశివపురం గ్రామంలో ఘనంగా జరిగింది. క్రిస్మస్ పండుగ వస్తున్న తరుణంలో ఆయా ప్రాంతాల్లో ఆయా జిల్లాల్లో ప్రపంచంలో సెమి క్రిస్మస్ లు ఏర్పాటుచేసి ప్రజలకు సువార్త అందించడం అనేది బైబిల్ వాక్యానుసారం. ఈ సందర్భంలో సదాశివపురం గ్రామమంతా క్రిస్మస్ పండుగ వాతావరణం కనిపించింది. దాదాపుగా 200 మంది భక్తులు యొక్క సెమీ క్రిస్మస్ పండుగలు పాల్గొన్నారు. ఈ సెమీ క్రిస్మస్ లో దూర ప్రాంతం నుండి వచ్చిన దైవ సేవకులు జె.ఇశ్రాయేలు దేవుని వాక్యాన్ని అందించి ప్రజల హృదయాల్లో ఏసుక్రీస్తుని నింపారు. ఏసుక్రీస్తు ఈ లోకానికి ఎందుకు వచ్చాడు ఈ లోకానికి వచ్చి ఏమి చేశాడు పాపులను రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడనీ మంచి వర్తమానాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు, పాస్టర్ బి.ఆదం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**-రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి అంబేద్కర్ ఆశయాల పరిరక్షణకు మద్దతు**

**-తెలిపిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**



**అనంతపురం డిసెంబర్ 22,( తరంగాలు)**
ధర్మవరం కళాజ్యోతి సర్కిల్లో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన ప్రదర్శనలో మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని, రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను అవమానించేవి" అని పేర్కొన్నారు.రాహుల్ గాంధీపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. "అంబేద్కర్ వారసత్వాన్ని, ఆయన ఆశయాలను నిజంగా పాటిస్తున్న పార్టీ కేవలం బీజేపీనే," అని హరీష్ బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ఆశయాలను ప్రేరేపించడంలో విఫలమైందని ఆయన అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

## చికిచ్ఛ పొందుతూ మృతి చెందిన యువతి



**తనకల్లు, డిసెంబర్ 22,( తరంగాలు)**
తనకల్లు మండలం పరిధిలోని తుమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన మేఘన, వయస్సు 15 సం.లు అను ఆమె అనారోగ్యంతో(కడుపునొప్పి ) బాధపడుతూ 16వ తారీఖున ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. ఆమె నిన్నటి దినం కర్నూలు జనరల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ మరణించినది. ఈ విషయంలో ఆమె తండ్రి గోవిందప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్సై గోపి తెలిపారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయాల ఏర్పాటుకు స్థలాలు అందజేయండి

**-ఎంపీ అర్వింద్**



**హైదరాబాద్, డిసెంబర్ 22,( తరంగాలు)**
"నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 20 ఎకరాల భూమిని అందజేయాలి," అని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ తో కలిసి ఈ విజ్ఞప్తి చేశారు. రైల్వే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ, "మాధవ్ నగర్ ఆర్ఓబి 50-50 పద్ధతిలో మంజూరు చేయబడింది. అడివి మామిడిపల్లి ఆర్ఓబి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైనప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మళ్ళించింది. కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు అందక ఇబ్బంది పడుతున్నారు," అని అర్వింద్ తెలిపారు. "ఇతర ఆర్వోబీల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి, పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలి," అని కోరారు. జిల్లాలో ప్రతిపాదిత జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ పనులకు సంబంధించి ఓఎల్ఎస్ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి కేంద్రానికి నివేదించాలని, జగిత్యాల పట్టణంలో కేంద్రీయ విద్యాలయం మంజూరయ్యే దశలో ఉందని, దీనికి కూడా స్థల అన్వేషణ చేయాలని సీఎంని కోరారు. జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, ఎంపీ అర్వింద్ తో కలిసి జగిత్యాల పట్టణానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. "తమ విజ్ఞప్తుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు," అని ఎంపీ అర్వింద్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి భగత్ సింగ్ నగర్ వాసుల వినతి....



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 22,( తరంగాలు)**
చింతల్ 128 డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలోని ధోబి ఘాట్ సమీపంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కాలనీవాసుల వినతిపై వెంటనే స్పందిస్తూ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టే అక్రమ నిర్మాణదారులపై వెంటనే చర్యలు తీసుకోని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని సబంధిత రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.

# ఘనంగా బిజెపి దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు అనబోయిన మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



**-జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి**



**దుండిగల్ డిసెంబర్ 22,( తరంగాలు)**
బిజెపి దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు అనబోయిన మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం గండి మైసమ్మ లోని ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ జన్మ దిన వేడుకలకు బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, శ్రీశైలం యాదవ్, బిజెపి నాయకులు పీసరి కృష్ణారెడ్డి, రాజశేఖర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మల్లేష్ యాదవ్ తొ కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జన్మదినం సందర్భంగా మల్లేష్ యాదవ్ మహిళలకు చీరలను, పురుషులకు చొక్కాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి దుండిగల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు నడికట్ల రోజా, రెడ్డం రాజేశ్వరి, నరసింహ చారి, వెంకటేష్ నాయక్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గూగులోత్ బద్రు నాయక్ సేవలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు

**-రూ 2 లక్షల పైన రుణమాఫీ మోక్షం ఎప్పుడో,,,?ఆ ఉసేత్తని ప్రభుత్వం.**



**భద్రాద్రి డిసెంబర్ 22,( తరంగాలు)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు లక్షల వరకు రుణమాఫీ ఆపై లోన్ వారి పరిస్థితి ఏంటి? రెండు లక్షల అరకొరగా రుణమాఫీ చేసిన ప్రభుత్వం రెండు లక్షల పైన రుణం పొందిన రైతుల పరిస్థితి వెంటనే దానిపై స్పష్టత ఇవ్వడం లేదు రెండు లక్షల వరకు మమ అనిపించి ఆపై రుణం ఉన్న రైతులకు మొండి చేయి చూపిస్తున్న అనే అనుమానాలకు వ్యక్తం అవుతున్నాయి దీంతో తోడు ఇప్పటివరకు రుణమాఫీ మొత్తం పూర్తి చేసినట్టు ప్రభుత్వం ప్రకటించడంతో రైతుల్లో ఆందోళన మరింత వ్యక్తం అయింది. అధికారుల దగ్గర వెళ్ళిన రైతులు అధికారుల ఈ విషయంపై ఏమి చెప్పలేకపోతున్నారు ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చేవరకు మేమేమీ చేయలేకపోతున్నామని చేతులెత్తేస్తున్నారు.రెండు లక్షల పై ఉన్న కొంతమంది రైతులు బ్యాంకులో జమ చేసినప్పటికీ బ్యాంకు అగ్రికల్చర్ అధికారులు స్పష్టత లేదు కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి రైతు భరోసా ఖరీఫ్ రబి రెండు సీజన్ల రైతు భరోసా రైతు అకౌంట్లో జమ చేయాలని సేవాలాల్ సేన తరపున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు ఆంగోత్ నాగేశ్ బానోత్ ప్రతాప్ బానోత్ శ్రీనివాస్ వీరేందర్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కేంద్రమంత్రి, మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి (కాక) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివి.

**-తొర్రూరు డిప్యూటీ తహసిల్దార్ ఉప్పల నరసయ్య.**

**-మాజీ ఎంపీ, మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుక.**



**తొర్రూరు డిసెంబర్ 22,( తరంగాలు)**
మాజీ కేంద్రమంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు కీర్తిశేషులు గడ్డం వెంకటస్వామి (కాక) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని తొర్రూరు డిప్యూటీ తహసిల్దార్ (ఇంచార్జ్ తహసిల్దార్) ఉప్పల నరసయ్య అన్నారు. ఆదివారం తొర్రూరు తహసిల్దార్ కార్యాలయంలో మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం వెంకటస్వామి (కాక) వర్ధంతి సందర్భంగా కాక చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రికార్డ్ అసిస్టెంట్ సందీప్, ఆఫీస్ సబార్డినేట్ (ఓఎస్) దూగుంట శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పార్లమెంటు సభ్యుడిగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో ముఖ్య సభ్యునిగా కొనసాగుతూ ఉమ్మడి రాష్ట్ర తెలుగు ప్రజలకు ఎన్నో సేవలు అదించిన మహనీయుడు కాకా అని కొనియాడారు. కాకా సేవలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల ప్రజలు మరిచిపోరని.. వారు చేసిన సేవలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు ప్రశాంత్, కళ్యాణ్, సిబ్బంది యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తా

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**కల్వకుర్తి, డిసెంబర్ 22,( తరంగాలు)**
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ముకురాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయాన్ని సందర్శించి, దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా లక్ష రూపాయల చెక్ ను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాను. అలాగే, నియోజకవర్గంలోని పేద ప్రజల అభ్యున్నతికై ఐక్యత ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు మరింత పెద్ద ఎత్తున కొనసాగిస్తాయి," అని తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "సుంకిరెడ్డి సహకారంతో దేవాలయ అభివృద్ధి ముందుకు సాగుతోంది. చెన్నకేశవస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా వారి మీద ఉండాలని కోరుకుంటున్నాము," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీస బాలరాజు, దేవాలయ కమిటీ సభ్యులు శ్రీను, శరత్, కురుమయ్య, సైదులు, వెంకటయ్య, లాలయ్య, నరసింహ మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన దేశినేని.పండిత్ రావు



**వంగూరు,డిసెంబర్ 22,( తరంగాలు)**
వంగూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా, దేశినేని పండిత్ రావు మాట్లాడుతూ, "30 కోట్ల ప్రజలు నేడు మన దేశంలో 140 కోట్ల ప్రజలున్న దేశానికి మార్గదర్శకంగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని, కేంద్ర మంచి పదవి నుండి బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం," అని అన్నారు. అదేవిధంగా, "బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఒకటేనని, బిఆర్ఎస్ నాయకులు ఈ అంశంపై ఏనాడు ఖండించలేదు," అని ఎద్దేవా చేశారు. ఏఐసీసీ మరియు పీసీసీ పిలుపుమేరకు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో రేపు అచ్చంపేటలో మధ్యాహ్నం రెండు గంటలకు నిరసన ర్యాలీ నిర్వహిస్తారని, వంగూరు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, వంగూరు మండల నాయకులు జనార్దన్, యాదగిరి రావు, జంగయ్య, గఫూర్, వెంకట్ రెడ్డి, బాలస్వామి, నరేందర్ రెడ్డి, సురేష్, దశరథం, అనంతరాములు, శివ, అన్వర్, రాములు, సత్యం, సైదులు, రామస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై పర్యటన



**శేరిలింగంపల్లి 22డిసెంబర్,తరంగాలు:**
ఆల్విన్ కాలనీ 124డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్లో డ్రైనేజీ వాటర్ పొంగి రోడ్ల మీదకు వచ్చి సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్పొరేటర్ కాలనీ లో పర్యటించి డ్రైనేజీ సమస్య గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, సంతోష్ ముదిరాజ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిగిరింత దయా సాగర్ రెడ్డికి చల్ల వంశీ చంద్ రెడ్డి శుభాకాంక్షలు



**మహేశ్వరం నియోజకవర్గం 22డిసెంబర్,తరంగాలు:**
ఇటీవలే జరిగిన తెలంగాన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షునిగా గెలుపొందిన మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామానికి చెందిన చిగిరింత దయా సాగర్ రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే, ఐతే ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి చల్ల వంశీ చంద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆయనతో భవిష్యత్తు కార్యాచరణ, మరియు ఇతర అంశాలను ముచ్చటించారు, ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైనందుకు చిగురింత దయాసాగర్ రెడ్డికి వంశి చంద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి.

**-సీనియర్ గురు స్వామి నిమ్మల శేఖర్.**

**తొర్రూరు 22డిసెంబర్,తరంగాలు:**



శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులు తొర్రూరు నుండి శబరిమలై వెళ్లేందుకు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ గురుస్వామి నిమ్మల శేఖర్ విజ్ఞప్తి చేశారు. నిమ్మల శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం డిసెంబర్ 22 నుండి జనవరి 8వ తేదీ వరకు శబరిమల వెళ్లే ప్రత్యేక రైలు రద్దు అయినవి... కావున శబరిమల వెళ్లడానికి రైలు కోసం ఎదురుచూస్తున్న అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అయ్యప్ప భక్తులు ఈ విషయాన్ని గమనించి డిసెంబర్ 29 న 7 రోజులు ట్రిప్ 8000/- జనవరి 9 న 10 రోజుల ట్రిప్ 9000/- బిక్ష , అల్పాహారం సవకార్యములు కల్పించడం జరిగిందని అయ్యప్ప భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బస్సు సౌకర్యాన్ని వినియోగించు కోవాలనుకునే అయ్యప్ప భక్తులు 9704602957 సెల్ నెంబర్ ను సంప్రదించాలని నిమ్మల శేఖర్ కోరారు.

## నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ 22డిసెంబర్,తరంగాలు:**



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన డైరీని, బేతేలు ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కె. సందీప్ కుమార్, రవి, ఎలీషా, కోటేశ్వరరావు, వర్మ, శ్రీనివాస్, హెచ్ఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొంపల్లి సత్యనారాయణ, అడ్వైజర్ ఆకుల ప్రభాకర్ గుప్తా, సెక్రెటరీ గజ్జి ఉపేందర్, వారి మిత్ర బృందం బాలస్వామి గౌడ్, బ్రహ్మం చారి, రాచకొండ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవులు పొందడంలోనే కాదు ప్రజలకు సేవ చేయడంలోనూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుండాలి





**కూకట్ పల్లి 22డిసెంబర్,తరంగాలు:**
ఇటీవల జరిగిన జిల్లా నియోజకవర్గ డివిజన్ స్థాయి ఎన్నికల్లో గెలుపొందిన యూత్ కాంగ్రెస్ నాయకులను కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, అభినందించి సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీని నడిపించే విషయంలో యూత్ కాంగ్రెస్ భుజస్కందాలపై వెలలేని పాత్ర ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పేర్కొన్నారు. పదవులు పొందడంలోనే కాదు ప్రజలకు సేవ చేయడంలోనూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు ఇటీవల జరిగిన మేడ్చల్ జిల్లా కూకట్పల్లి నియోజకవర్గం డివిజన్ స్థాయి యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులతో ఆదివారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో రమేష్ సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశానికి దశ దిశ చూపిందని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే దేశం స్వయం సమృద్ధిని సాధించింది అన్నారు గుండుసూది నుంచి అంతరిక్ష ప్రయోగం వరకు పరిశ్రమలు ప్రాజెక్టులు ఉద్యోగ ఉపాధి కల్పన సామాజిక అభివృద్ధి కంప్యూటర్ రంగం వరకు కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాల వల్లనే సాధ్యమైంది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించడం ద్వారా సమాజంలో నాయకుడుగా గుర్తింపు పొందవచ్చు అన్నారు. గెలుపొందిన నాయకులకు ఆయన శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాదు ప్రతాప్ రెడ్డి, లక్ష్మయ్య, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ,మేకల రమేష్ ,మధు గౌడ్, బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రవి భౌతిక దేహానికి మార్నేని రవీందర్ రావు నివాళి





**వర్ధన్నపేట ప్రతినిధి, 22డిసెంబర్, తరంగాలు:**
వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండాకు చెందిన అంగోతు రవీందర్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఆదివారం రవి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వీరి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అప్సర్, పులి శ్రీనివాస్ గౌడ్,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

**-50కిలోల బియ్యం అందజేసిన వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్**



**వర్ధన్నపేట, 22డిసెంబర్, తరంగాలు :**
మృతురాలి కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యాన్ని అందజేసి వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్ మానవత్వాన్ని చాటుకున్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మైదం లక్ష్మి నరసమ్మ ఇటీవల మృతి చెందింది.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతురాలి కుంటుంబానికి 50కిలోల బియ్యాన్ని పత్రి భాను ప్రసాద్ అందచేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు, మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,తుళ్ళ రవి, గడ్డం సమ్మయ్య,మల్లెపక సమ్మయ్య,తాటికాయల రాములు, గ్రామస్తులు సభ్యులు మొహ్మద్ మక్సూద్,మహ్మద్ సన్నీ,తదితరులు పాల్గొన్నారు.


## గీతా కార్మికున్ని పరామర్శించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్



**వర్ధన్నపేట ప్రతినిధి,22డిసెంబర్,తరంగాలు:**
వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన ముత్యం యాకాంబరం గౌడ్ ఇటీవల నల్లబెల్లి గ్రామ శివారులోని తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో కాలుజారి కింద పడ్డాడు.యాకాంబరం గౌడ్ కు రెండు చేతులు పూర్తిగా విరగడం తో పాటు చాతి భాగంలో తీవ్రంగా గాయలై ఏంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ కార్పొరేషన్ నుండి వచ్చే తక్షణ ఆర్థిక సాయం 15 వేల రూపాయలు వెంటనే అందించడం తో పాటు పూర్తి వికలాంగుడు అయినందున ప్రభుత్వం నుండి వచ్చే ఐదు లక్షల ఎక్స్గ్రేషియాను తొందరగా వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య

**22డిసెంబర్,తరంగాలు:డోర్నకల్ :**
ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. సిరోల్ సబ్ ఇన్స్పెక్టర్ నగేష్ కథనం ప్రకారం.. సక్రం నాయక్ తండాకు చెందిన తేజవత్ శ్రీను(38) కుటుంబ వ్యవసాయం నిమిత్తం అప్పుల పాలై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## బిజినెస్

# మళ్లీ భారీగా తగ్గిన బంగారం ధరలు

ఇటీవల వరకు బంగారం ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర 80 వేల మార్క్ ను సైతం దాటింది. కానీ గత కొద్ది రోజులుగా వాటి ధరలు కొద్ది కొద్దిగా తగ్గుతూ దిగి వస్తున్నాయి. ఆదివారం 22 క్యారెట్ల బంగారం 100 గ్రాముల ధర 7,10,000 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం 100 గ్రాముల ధర 7,74,500 గా ఉంది. గత వారం కిలో వెండి ధర సైతం రూ. లక్ష మార్కుకు చేరుకొంది. ఇక వెండి ధరను పరిశీలిస్తే.. వాటి ధర సైతం తగ్గుతూ వస్తోంది. ఈ వారం ప్రారంభంలో కిలో వెండి ధర రూ. 99,900 ఉండగా.. నేడు.. అంటే ఆదివారం కిలో వెండి ధర రూ. 99,000గా ఉంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.7,74,500, 22 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.7,10,000గా ఉంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో మాత్రం దేశంలోని వివిధ




ప్రాంతాల కంటే.. పసిడి ధర గరిష్టంగా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.7,76,000గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 7,11,500గా ఉంది.

**ప్రధాన నగరాల్లో బంగారం ధర (100 గ్రాములు) ఎంత ఉందంటే..**

హైదరాబాద్ లో రూ. 7,10,000 (22 క్యారెట్లు), రూ. 7,74,500 (24 క్యారెట్లు)
విజయవాడ: రూ. 7,10,000 (22 క్యారెట్లు), రూ.7,74,500 (24 క్యారెట్లు)
విశాఖపట్నం: రూ. 7,10,000 (22 క్యారెట్లు), రూ. 7,74,500 ( 24 క్యారెట్లు)

**ఇక ప్రధాన నగరాల్లో కిలో వెండి ధర.. ఏ విధంగా ఉందంటే..**

హైదరాబాద్: రూ. 99,000
విజయవాడ: రూ. 99,000
విశాఖపట్నం: రూ. 99,000

# భారత వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చు

**- కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ అంచనా**

**ముంబయి**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండొచ్చని కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ అంచనా వేసింది. వచ్చే 2025-26లో 6.7 శాతంగా నమోదు కావొచ్చని పేర్కొంది. ప్రపంచ అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్‌లో సుస్థిర వృద్ధి కొనసాగనుందని తన 2025కి సంబంధించి సెక్టార్ ఔట్‌లుక్-2025లో విశ్లేషించింది. ”అంతర్జాతీయ అనిశ్చిత వాతావరణం మధ్య ప్రయివేటు మూలధన వ్యయంలో ఊహించిన స్థాయిలో కార్యరూపం దాల్చనందున దీర్ఘకాలిక పెట్టుబడుల్లో సంకోచం ఉంటుంది. అయినప్పటికీ ద్రవ్య విధాన సడలింపు మద్దతుతో 2025లో ప్రైవేట్ పెట్టుబడిలో మెరుగుదలని ఉండొచ్చు.” అని కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సచిన్ గుప్తా పేర్కొన్నారు.

# 2024లో రికార్డ్ ఐపీఓలు

**- రూ.1.6 లక్షల కోట్ల నిధుల సమీకరణ**
**- ఈ వారంలో మరో మూడు ఇష్యూలు**

**ముంబయి**

ప్రస్తుత ఏడాది 2024లో రికార్డ్ స్థాయిలో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్లు (ఐపిఒ)లు నమోదయ్యాయి. నిధుల సమీకరణలో నూతన మైలురాయిని తాకాయి. అనుకూలమైన మార్కెట్ పరిస్థితుల వల్ల రూ.1.6 లక్షల కోట్ల నిధులు సమీకరించాయి. హ్యుందారు మోటార్ ఇండియా దేశ మార్కెట్ల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో రూ.27,870 కోట్ల ఐపిఒతో రికార్డ్‌ను నమోదు చేసింది. 2023తో పోల్చితే 2024లో ఐపిఒకు వచ్చిన కంపెనీల సగటు నిధుల సమీకరణ రెట్టింపై రూ.1,700 కోట్లకు చేరింది. గతేడాది ఇష్యూల సగటు మొత్తం రూ.867 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఒక్క డిసెంబర్‌లోనే 15 కంపెనీలు ఐపిఒకు




వచ్చాయి. స్టాక్ ఎక్సేంజీల సమాచారం ప్రకారం.. 2024లో 90 తొలి పబ్లిక్ ఇష్యూలు వచ్చాయి. మొత్తంగా రూ. 1.6 లక్షల కోట్లు సమీకరించబడ్డాయి. అదనంగా వొడాఫోన్ ఐడియా ఫాలోఆన్‌ఆఫర్ రూ.18,000 కోట్లు సమీకరించింది. డిసెంబర్ 23-24 తేదీల్లో ముగియనున్న ఎనిమిది ఐపిఒలు కూడా ఇందులో ఉన్నాయి. 2023లో 57 కంపెనీలు ఐపిఒకు వచ్చి రూ.49,436 కోట్ల నిధులు సమీకరించాయి. 2021లో 63 కంపెనీలు రూ. 1.2 లక్షల కోట్లను సమీకరించాయి. ”పెరుగుతున్న రిటైల్ భాగస్వామ్యం, బలమైన దేశీయ ఇన్‌ఫ్లోలు, ఎఫ్‌పిఐల క్రియాశీల భాగస్వామ్యం, ప్రయివేటు పెట్టుబడులు పెరుగుదల, మౌలిక సదుపాయాలు, కీలక రంగాలపై ప్రభుత్వ కీలక దృష్టి సమిష్టిగా నిధుల సేకరణకు మద్దతును అందించాయి.” అని ఆనంద్ రాఠీ అడ్వైసర్స్ డైరెక్టర్ వి ప్రశాంత్ రావు పేర్కొన్నారు.

## స్పోర్ట్స్

# అండర్ 19 ఆసియా మహిళల టీ20 చాంపియన్‌గా భారత్

మహిళల అండర్-19 ఆసియాకప్ టోర్నీలో యువ భారత్ అదరగొట్టింది. టోర్నీలో అపజయమెరుగని నిక్కీ ప్రసాద్ సారథ్యంలోని భారత జట్టు కౌలాలంపూర్‌లో జరిగిన ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించింది. దీంతో ఆసియా క్రికెట్ కౌన్సిల్ తొలిసారిగా నిర్వహిస్తున్న టోర్నీని టీమ్‌ఇండియా సొంతం చేసుకున్నది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 117 పరుగులకు పరిమితమయింది. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన బంగ్లా జట్టు 76 రన్స్‌కే ఆలౌట్ అయింది. దీంతో 41 రన్స్‌తో విజయం సాధించిన యువ భారత్ టోర్నీని విజేతగా నిలిచింది.టాస్ గెలిచిన బంగ్లాదేశ్.. భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే బ్యాటర్లు విఫలమవడంతో 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 117 రన్స్‌కే పరిమితమైంది. అయితే కష్టాల్లో ఉన్న జట్టును తెలంగాణ యువ కెరటం గొంగడి త్రిష మరోసారి ఆదుకుంది. 5 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 41




బాల్స్‌లోనే 52 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. మరో బ్యాటర్ మైథిలి వినోద్ 12 బాల్స్‌లోనే 17 పరుగులు రాబట్టింది. ఇక చేజింగ్‌కు దిగిన బంగ్లా బ్యాటర్లు భారత బౌలర్లను ఎదుర్కొలేకపోయారు. దీంతో 18.3 ఓవర్లలో 76 రన్స్‌కే ఆలౌట్ అయ్యారు. ఆయుశి శుక్లా 3 వికెట్లు తీయగా, పరుణికా సిసోడియా 2 వికెట్లు పడగొట్టింది.


# అమెరికా కెప్టెన్ అనికకు సన్మానం




ప్రతిష్ఠాత్మక ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో పాల్గొనే అమెరికా మహిళల జట్టు కెప్టెన్ కొలన్ అనికారెడ్డి, లెగ్‌స్పిన్నర్ ఇమ్మడి శాన్విని సెంటర్ ఫర్ క్రికెట్(సీఎఫ్‌సీ) ఎక్సలెన్స్ అకాడమీ ఘనంగా సన్మానించింది. ఆదివారం అకాడమీ నిర్వహకులు భరణి, చీఫ్‌కోచ్ జగదీశ్‌రెడ్డి కలిసి అభినందించారు.అమెరికా అండర్-19 జట్టులో కీలక ప్లేయర్లు ఉన్న వీరు తెలుగు మూలాలు కల్గిన వారు. గత కొద్ది నెలలుగా హైదరాబాద్‌లో ఐసీసీ లెవల్-3 కోచ్ జగదీశ్‌రెడ్డి దగ్గర వీరు శిక్షణ తీసుకుంటున్నారు. వీరికి సీఎఫ్‌సీ నిర్వాహకులు భరణి క్రికెట్ కిట్లను అందజేశారు. భవిష్యత్‌లోమరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# రోహిత్ శర్మ మోకాలికి గాయం

ఆస్ట్రేలియాతో బాక్సింగ్ డే టెస్టుకు ముందు భారత్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ(బీజీటీ) సిరీస్‌లో సూపర్‌ఫామ్‌మీదున్న ఓపెనర్ కేఎల్ రాహుల్ ఇంజ్యూరీ అవగా.. తాజాగా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా గాయపడ్డాడు. మెల్‌మోర్న్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా హిట్‌మ్యాన్‌కి గాయమైంది. త్రోడౌన్ స్పెషలిస్ట్ దయాను ఎదుర్కొనే క్రమంలో రోహిత్ ఎడమ మోకాలికి బాల్ బలంగా తగిలింది. దీంతో అతడు నొప్పితో విలవిలలాడినట్లు పలు రిపోర్టులు పెర్కొన్నాయి. వెంటనే అతనికి ఫిజియో ఐస్ ప్యాక్‌ను తెచ్చి మోకాలి మర్ధన చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. అయితే రోహిత్ గాయంపై బీసీసీఐ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు.కాగా, శనివారం నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న



సమయంలో కేఎల్ రాహుల్ కుడిచేతికి బంతి బలంగా తాకిన విషయం తెలిసిందే. దీంతో వెంటనే ఫిజియో ప్రాథమిక చికిత్స అధించాడు. అయితే రాహుల్ గాయం అంత తీవ్రమైనది కానట్లు తెలుస్తున్నది. ఇక రోహిత్ బాక్సింగ్ డే టెస్ట్‌కు దూరమైతే సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్‌లో ఎవరినో ఒకరిని తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 26 నుంచి బాక్సింగ్ డే టెస్టు ప్రారంభం కానుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇరుజట్లు 1-1తో సమానంగా ఉన్నాయి. మూడో టెస్టు డ్రాగా ముగిసింది.




# గేమ్ ఛేంజర్' నుంచి 'దోప్' సాంగ్ వచ్చేసింది

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన 'గేమ్ ఛేంజర్' నుంచి మరో సాంగ్ విడుదలైంది. డల్లాస్‌లో ప్రీరిలీజ్ వేడుక సందర్భంగా 'దోప్' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. తమన్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. తమన్, రోషిణి జేకేవీ, పృథ్వీ, శ్రుతి రంజని ఆలపించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా జనవరి 10న పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



# అనుకున్నట్టే ట్రోల్ చేశారు

మరి సోషల్ మీడియా ఊరుకుంటుందా!? ట్రోల్స్ మొదలయ్యాయి. ఆ వీడియో షేర్ చేస్తూ, రష్మికను ఆటపట్టించడం మొదలుపెట్టారు. దాంతో నాలిక కరుచుకున్న మన నేషనల్ క్రష్.. వెంటనే మరో వీడియో పోస్ట్ చేసింది.. 'గిల్లీ.. ఒక్కడు రీమేక్ కదా.. ఇంటర్వ్యూ అవ్వగానే అనుకున్నా వీడియోను ట్రోల్ చేస్తారని. అనుకున్నట్టే జరిగింది.. నిజంగా సారీ.. 'పోకిరి'ని అదే పేరుతో తమిళంలో రీమేక్ చేశారుకదా.. నాకు తెలుసు. ఏదేమైనా నాకు వారి సినిమాలన్నీ ఇష్టమే..' అంటూ ఫన్నీ ఎమోజీలు జోడించింది రష్మిక. ఇదిలావుంటే.. 'పుష్ప2' హిట్‌తో మంచి జోష్ మీదున్న ఈ అందాల భామ చేతులో ప్రస్తుతం దక్షిణాదితోపాటు బాలీవుడ్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. కుబేరా, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాల్లో ఆమె నటిస్తున్నది. మాటల్లో పొరపాట్లు దొర్లడం సహజం. ముఖ్యంగా సినిమాల విషయంలో ఓ పేరుకు బదులు మరో పేరు చెప్పేయడం ప్రతి ఒక్కరికీ జరుగుతూనే ఉంటుంది. ఇటీవల రష్మిక మందన్నా ఓ ఇంటర్వ్యూలో అలాంటి పొరపాటే చేసింది. విజయ్ 'గిల్లీ' సినిమా గురించి మాట్లాడుతూ 'నేను థియేటర్లో చూసిన తొలి సినిమా 'గిల్లీ'. వెండితెరపై చూసిన తొలి హీరో విజయ్ సార్. అందులోని పాటలంటే నాకు చాలా ఇష్టం. ఆ పాటలకు ఎన్నోసార్లు స్టేజ్‌పై డాన్సులు చేశా.' అని చెప్పుకొచ్చింది. అంతవరకూ బాగానే ఉంది.. చివర్లో 'గిల్లీ.. తెలుగులో మహేశ్ సార్ నటించిన 'పోకిరి'కి రీమేక్' అని సెలవిచ్చేసింది. నిజానికి 'గిల్లీ'.. మహేశ్ 'ఒక్కడు' సినిమాకు రీమేక్.



# శరవేగంగా వార్2

తారక్ ప్రస్తుతం 'వార్ 2'లోని తన పార్ట్‌ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇప్పటికే ఈ సినిమా చాలా భాగం షూటింగ్ పూర్తయింది. ఇండియాతోపాటు దుబాయ్, మలేషియాలో మూడు షెడ్యూల్స్ పూర్తి చేశారు దర్శకుడు ఆయాన్ ముఖర్జీ. రీసెంట్ షెడ్యూల్‌లో ఎన్టీఆర్ సోలో ఎపిసోడ్స్‌తోపాటు హృతిక్‌పై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ షెడ్యూల్‌ని పూర్తి చేసుకొని ఇటీవలే తారక్ హైదరాబాద్ చేరుకున్నారట. 'దేవర' షూటింగ్ పూర్తవ్వగానే గ్యాప్ తీసుకోకుండా 'వార్ 2'ని మొదలుపెట్టేశారు తారక్. ఈ సినిమా పూర్తిచేసి, వెంటనే ప్రశాంత్‌నీల్ ప్రాజెక్ట్‌లోకి ఎంట్రీ ఇవ్వాలి. నిజానికి జనవరి నుంచే ప్రశాంత్‌నీల్ సినిమాను పట్టాలెక్కించాలనుకున్నాడు తారక్. కానీ 'వార్2' లేట్ అవ్వడంతో ఈ సినిమా షూటింగ్ ఫిబ్రవరికి మారింది. అందుకే ఎట్టిపరిస్థితుల్లో జనవరిలో 'వార్ 2'కు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారాయన. ఆగస్ట్ నుంచి 'వార్2' ప్రమోషన్స్ కూడా ఎన్టీఆర్ డేట్స్ ఇవ్వాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని యష్‌రాజ్ సంస్థని తారక్ పరుగులు పెట్టిస్తున్నారని వినికిడి.



# అల్లు అర్జున్ కంటే గొప్పగా ఇంకెవ్వరూ నటించలేరు'..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటించిన చిత్రం 'పుష్ప-2 ది రూల్. డిసెంబర్ 5న విడుదలైన ఈ సినిమా భారీ వసూళ్లు సాధిస్తోంది. తెలుగుతో తమిళ్, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లోనూ పుష్ప 2 సినిమా అదరగొడుతోంది. ముఖ్యంగా బన్నీ సినిమా ధాటికి బాలీవుడ్ రికార్డులన్నీ బద్దలైపోయాయి. ఇప్పటికే పుష్ప 2 సినిమాకు దాదాపు రూ. 1600 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. ఇక పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కూడా పుష్ప 2 సినిమాను చూసి సోషల్ మీడియాలో తమ అభిప్రాయలను పంచుకుంటున్నారు. తాజాగా టాలీవుడ్ ప్రముఖ నటి పూనమ్ కౌర్ పుష్ప 2 సినిమాను చూసింది. అనంతరం చిత్ర బృందానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. 'మొత్తానికి పుష్ప-2 సినిమా చూశాను. తెలంగాణలో సమ్మక్క సారలక్క జాతర ఎలాగో.. గంగమ్మ జాతరను అక్కడ అంత బాగా చూపించారు. మన ఆచార, సంస్కృతి, సంప్రదాయాలను చాలా బాగా చూపించారీ సినిమాలో. అల్లు అర్జున్ కంటే గొప్పగా ఇంకెవ్వరూ అలా నటించలేరు' పుష్ప 2 పై ప్రశంసల వర్షం కురిపించింది పూనమ్. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట బాగా వైరలవుతోంది. బన్నీ అభిమానులు పూనమ్ పోస్టును తెగ వైరల్ చేస్తున్నారు. అదే సమయంలో 'నీ టైమింగ్ ఏమి బాగోలేదు మేడమ్. అల్లు అర్జున్ అండ్ పుష్ప 2 టీమ్ ఇప్పుడు సమస్యలతో సతమవుతున్నారు. ఇలాంటి టైమ్ లో ఈ పోస్ట్ అవసరమా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు.కాగా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమాను వివాదాలు వెంటాడుతున్నాయి. ఈ సినిమా ప్రీమియర్స్ లో భాగంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయింది. అలాగే ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలోనే.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో సంధ్య థియేటర్ ఘటనపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఇక దీనిపై అల్లు అర్జున్ కూడా ప్రెస్ మీట్ పెట్టి తన తప్పు లేదని వివరణ ఇచ్చుకున్నాడు. అనుమతి ఇస్తే ఇప్పుడే శ్రీతేజ్ ను కలుస్తానని కూడా తెలిపాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**